## అంకురార్పణతో కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలంగా పిలువబడే ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు టీటీడీ ఆధ్వర్యంలో అత్యంత వైభవపేతంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో మంగళవారం సాయంకాలం టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు అంకురార్పణ కార్యక్రమంతో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు నాంది పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను నూతన వస్త్రాలతో, ఆభరణాలతో, పుష్పాలతో శోభాయమనంగా అలంకరించి మధ్య మంటపములో



8 లో

17
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
17 బుధవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

# సేవ చేస్తాం ఆదరించండి

**నియోజకవర్గానికి చుట్టేస్తున్న కూటమి నాయకులు**
**ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు మండలాల్లో ముమ్మర ప్రచారం**
**హాజరైన ముక్కా వరలక్ష్మి, సాయి వికాస్ రెడ్డి**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: సేవ చేస్తాం ఆదరించండి, రైల్వే కోడూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అమూల్యమైన ఓటుతో కూటమి అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామని ముక్కా వరలక్ష్మి, ముక్కాసాయి వికాస్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం, రైల్వే కోడూరు మండలాలలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, తామ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాల గురించి వివరించారు. అలాగే ప్రజల యొక్క కష్టాలను తెలుసుకుని కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషికి సంపూర్ణ ఆరోగ్యంతో పాటు గూడు, కూడు, గుడ్డ ఎంతో అవసరమని, ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యవసర సరుకులు

# ముక్కోనపు పోటిలో విజేత ఎవరో...!



## అంతుపట్టని కమలాపురం ప్రజల నాడీ - హోరా.. హోరీగా ఫ్యాన్-సైకిళ్ళ ప్రచారం

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం నియోజకవర్గ ఓటర్ల నాడీ అంతుపట్టడము లేదు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఫ్యాన్ సైకిళ్ళ ప్రచార హెరీరు కొనసాగుతున్నది. కమలాపురం నియోజకవర్గములో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ పుత్తా నరసింహారెడ్డి తనయుడు పుత్తా చైతన్యరెడ్డిని అభ్యర్తిగా ప్రకటించినారు. వీరికి మద్దతుగా జనసేనా బి.జి..పి. పార్టీలు కలసి ప్రచారంలో పాల్గొంటున్నారు. గత 4 పర్యాయాములుగా ఎన్నికలలో ఓటమిని చవిచూచిన పుత్తా నరసింహారెడ్డి ఎలాగైనా సరే ఈ ఇన్నికలలో విజయం సాధించాలని ప్రజలకు చేరువ అయ్యేందుకు ముమ్మర ప్రచారాన్ని చేపడుతున్నారు. వరుసగా 3 సార్లు ఓటమి పాలైన అభ్యర్థుకు టికెట్ ఇచ్చేదిలేదని నారా లోకేష్ ప్రకటించడముతో పుత్తా నరసింహారెడ్డి కుమారుడు చైతన్య రెడ్డిని ప్రకటించడము జరిగింది. దీనితో పార్టీ క్యాడర్లో నిరుత్సాహము మొదలైంది. పుత్తా నరసింహారెడ్డిని ప్రకటించాలని ద్వితీయ శ్రేణుల నాయకులు కేంద్రపార్టీ కార్యాలయానికి చేరుకొని విన్నవించారు. పుత్తా నరసింహారెడ్డి అయితే ఓటర్లనుండి సానుభూతి అవకాశం ఉన్నదని పుత్తా నరసింహారెడ్డికే టికెట్ ఇవ్వాలని పార్టీ నాయుకుని విన్నవించినారు. అభ్యర్తి మార్పుపై స్పష్టత రాకపోయినప్పటికి ప్రచారాన్ని ముమ్మరముగా సాగిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్తిగా ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్తి రవీంద్రనాధ్ రెడ్డిని ప్రకటించినది. రవీంద్రనాధ్ రెడ్డి ఇప్పటికే 2 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలవడము జరిగినది. ముచ్చటగా 3వ సారి విజయం సాధించాలని పక్కాగా ప్రణాళిక నిర్వహిస్తున్నారు. అయితే పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు ప్రభుత్వములో ఎటువంటి ఆర్థిక భరోసా కలుగలేదని నిరుత్సాహముతో ఉన్నారు. దీనిని అధికమించేందుకు ఎమ్మెల్యే రవీంద్రనాధ్ రెడ్డి స్వయంగా రంగములోకి దిగి వారిని బుజ్జగించే ప్రయత్నము మొదలు పెట్టారు. తెలుగుదేశం పార్టీలో క్రియా శీలకముగా ఉంటూ పుత్తాకు వ్యతిరేకముగా ఉన్న సాయినాధ్ శర్మను తమ వైపు తిప్పుకోవడములో ఎమ్మెల్యే సపలీకృతమయ్యారు. దీనితో కమాలాపురం, వి.యన్.పల్లె, చెన్నూరు మండలాల్లో పార్టీ పుంజుకుంటుందని నమ్మకముతో ఉన్నారు. కమలాపురం చరిత్రలో 3వ సారి ఎమ్మెల్యే పోటీచేసి గెలిచిన దాఖలాలు లేవు. సెంటుమెంటుగా 3వ సారి పోభియాను పోగొట్టేందుకు ఎమ్మెల్యే ఉత్తరాన ప్రత్యేక యాగాలు నిర్వహించినట్లు విశ్వనీయ సమాచారం. తాజాగా మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డిని సైతం వై.సి.పి.లో చేర్చుకొనేందుకు మార్గము సుమంగమైందనే ప్రచారం సాగుతోంది. దీనితో 3వ సారి విజయం తథ్యమని వై.సి.పి. క్యాడర్ నమ్ముతుంది. మరోవైపు ఇండియా కూటమి అభ్యర్తిగా సి.పి.ఐ.కి చెందిన గాలిచంద్ర బరిలో ఉన్నారు. ఈయనకు మద్దతుగా కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా చేపట్టిన రోడ్డు షోకు మంచి స్పందన లభించినది. మొట్టమొదటి అభ్యర్థి స్తానాన్ని గెలిచిన చరిత్ర తమదని రానున్న ఎన్నికలలో ఒకసారి 6లో

# రెడ్ల చూపు ఎటువైపు?



**వైసీపీకే కొమ్ము కాస్తారా**
**మనసు మార్చుకుంటారా**
**రైల్వే కోడూరులో మద్దతు ఎవరికి?**
**ఇరువైపులా పెత్తనం వారిదే,,,**
**మరి ఎవరికి అండగా నిలిచేనో?**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో ఎస్సీ నియోజకవర్గంలో ఉన్న రైల్వే కోడూరులో ఈసారి రెడ్ల కమ్యూనిటీ ఎవరికి మద్దతిస్తుందో అని పలువురు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. ఈ చర్చకు ప్రధాన కారణం ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వుడు కావడంతో గత కాంగ్రెస్ హయాం నుండి నేటి వైకాపా ప్రభుత్వం వరకు వైకాపాలో రెడ్లదే పెత్తనం. వైకాపాకు సంపూర్ణ మద్దతు అందిస్తూ ఐదు మండలాలలోనూ వారే బాధ్యతలు తీసుకుంటూ గెలుపు తీరాలకు చేర్చేలా ప్రణాళికలు సిద్ధం చేసి విజయం సాధించేలా ముందుకు వెళ్లేవారు. ఈ నియోజకవర్గంలో రెడ్లు అంటే వైకాపా పార్టీ, కమ్మ అంటే టిడిపి పార్టీ అనే నానుడు ఉంది. అయితే ప్రస్తుత ఎన్నికల్లో బలిజలు పూర్తిగా మద్దతు పలికే జనసేన పార్టీ, టిడిపి పార్టీ, బిజెపి పార్టీలో ఉమ్మడిగా పోటీ చేస్తుండడం, వైకాపా ఒంటరిగా పోటీ చేస్తుండడంతో ఒక్కసారిగా నియోజకవర్గంలో పరిస్థితులు మారిపోయాయి. ఈ నియోజకవర్గంలో కూటమి తరుపున జనసేన పోటీ చేస్తుండడంతో మెజార్టీ బలిజలు ఆ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఇక కమ్మలు ఎలాగో టిడిపి పార్టీ మద్దతు ఇచ్చే పార్టీకే ఓట్లు వేసే అవకాశం ఉంది. మరి వైకాపా పార్టీకి బలం, బలగంగా ఉన్న రెడ్ల పరిస్థితి ఈసారి అయోమయంగా తయారైంది. ఇందుకు ప్రధాన కారణం రైల్వే కోడూరు టిడిపి ఇన్‌చార్జిగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముక్కా రూపానంద రెడ్డి బాధ్యతలు తీసుకోవడం, జనసేన తరఫున ఆయనకు 6లో

# బాబు, జగన్, పవన్ బిజెపి పార్టీకి తొత్తులుగా మారారు

**ఏపీకి రాజధాని, ప్రత్యేక హెూదా, పోలవరం ఏమయ్యాయి..!!**
**ఇవ్వన్ని ఫ్యాన్ గాలికి కొట్టుకుపోయియా**
**ఏపీ న్యాయ్ యాత్ర సభలో వైఎస్ షర్మిల**



7 లో

## ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు

కడప సిటి మేజర్ న్యూస్ : జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఎంపిక చేసినందుకు పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణకు దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలు, బడుగు బల హీన వర్గాలను కలుపుకుని ముందుకు వెళ్తానని చెప్పారు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు ప్రస్తుత రాజకీయాలు కుల పిచ్చితో ఉన్నాయని వాటి నుంచి స్వచ్ఛమైన రాజకీయాలకు పునాది వేస్తామన్నారు నియోజకవర్గ ప్రజలు తమ పార్టీ టార్చ్‌లైట్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి ఆదరించాలని కోరారు.

## మా అన్నను గెలిపించండి : ఆకేపాటి అనిల్



రాజంపేట మేజర్ న్యూస్ : తన అన్న వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని గెలిపిం చాలని సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం రాజం పేట పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముం దుగా పాత బస్టాండు కూడలిలోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమ ర్నాథ్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిధున్రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, ఏ.పీ. ఎన్. ఆర్.ఐ.టి.ఎస్ రత్నాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పోలి మురళిరెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాజ్, మండల పార్టీ కన్వీనర్ రామ్మోహన్ నాయుడు, మునిసిపల్ కౌన్సిలర్లు నవీన్ శెట్టి, పెంచ లయ్య నాయుడు, మున్నా, లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ భాస్కర్ రాజు, భరత్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ దండు గోపి, పోలి వేణుగోపాల్ రెడ్డి, మందపల్లి సర్పంచ్ హరి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు పట్ల నిర్లక్ష్యం తగదు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట ఆర్టికల్చర్ కళా శాలలో ఏపీవో పిఓలకు ప్రత్యేక ఎన్నికల పట్ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో లీలారాణి మాట్లాడుతూ పూర్తి స్థాయిలో ఎన్నికల పట్ల బాధ్యతగా పనిచేయాలని ప్రతిష్టాత్మకంగా ఎన్నికల విధులను నిర్వహించాలని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే ఆర్వో దృష్టికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శివ రాముడు, దిటి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, ఎన్నికల అధికారి సిద్దు, సంబంధిత ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రంలో అవినీతి రహిత పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందని వైఎస్సార్‌సీపీ నేతలు ఇసి దినేష్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అలవలపాడు గ్రామంతో పాటు రామిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో వారు వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నైపథ్యంలో గ్రామంలో పూల వర్షం కరిపించి, ప్రతి గడప వద్ద మహిళలు హారతులు పట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన ఈ ఐదేళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని స్వాగతించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అలాగే కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలను తమ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజలు మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్. రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు, ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ, వైస్ ఎంపిపి గజ్జల రమణమ్మ, సర్పంచ్ గజ్జల లక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, రామాంజనేయరెడ్డి, నాగశేఖర్ రెడ్డి, చిన్ననాగిరెడ్డి, లక్ష్మిరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల ఇంటింటి ప్రచారం

### "గజమాలతో వైయస్ మనోహర్ రెడ్డికి ఘన స్వాగతం"



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల నియోజవర్గంలో వైకాపా ఎన్నికల ప్రచారం జోరుగా హుషారుగా కొనసాగు తోంది. పులివెందుల పట్టణంలో 21వ వార్డులో మంగళవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. వార్డ్ కౌన్సిలర్ ఎస్ వెంకట రమణ అలియాస్ కోడి రమణ మున్సి పల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి గజమాలవేసి డప్పు వాయిద్యాలతో వందల సంఖ్యలో మహిళలు నృత్యాలు చేసుకుంటూ పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వైయస్ మనోహర్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. మున్సిపల్ పరిధిలోని 21 వ వార్డ్ మారుతి బజార్, చౌడమ్మ వీధి, నెహ్రూ నగర్ వివేకానంద నగర్, విశ్వభారతి నగర్ వీధుల నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలనలో సంచలన మార్పులు తెచ్చిన ఘనత జగనన్నది అని ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టినది ఒక జగనన్న మాత్రమేనని అన్నారు. మేము ఈ ప్రభుత్వంలో చేసిన మంచిని చూసి మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించి జగనన్న, అవినాష్ రెడ్డినీ అఖండ మెజా రిటీతో గెలిపించి మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ప్రజ లను కోరారు. ఈ వార్డ్ నందు నీటి సమస్య వుంది అని వార్డు ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆ సమస్యను సంబంధిత సిబ్బందితో మాట్లాడి పరిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ గోటూరు చిన్నప్ప, సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, జేసిఎస్ కన్వీనర్లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి, గంగా మహేశ్వర్ రెడ్డి, ఖాదర్ బాషా, దేవస్థాన మాజీ చైర్మన్ ఏర్వ వెంకట సుబ్బయ్య, వైకాపా నాయకులు కొంగనపల్లి మురళి కుమార్, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, ఎరగుడి పాలెం డానియల్, తోటంశెట్టి హరికృష్ణ, సిద్దయ్య, జయప్రకాష్, పసుపులేటి రవి శంకర్, మహిళా నాయకురాలు రాజేశ్వరి, యువజన నాయకులు ప్రదీప్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చిన జగనన్న

### ఎన్నికల ప్రచారంలో డి.సి. గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ 2019 ఎన్నికల ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఈరోజు బద్వేల్ నియోజక వర్గం పరిధిలోని పోరు మామిళ్ల మండలం కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, పంచా యతీ రాజ్ ప్రభుత్వ సలహా దారులు నాగార్జున్ రెడ్డి, ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తికు ఘనంగా స్వాగతం పలికి సత్కరించడం జరిగింది. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సుధ, ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని నేరుగా ఎదుర్కోలేక చంద్రబాబు పవన్ కళ్యాణ్ బిజెపితో జతకట్టి మరోసారి మోస పూరిత వాగ్దానాలతో ప్రజల వద్దకు వస్తున్నారని వారి మాటలు నమ్మ వద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి భాష, రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ బాలయ్య, యనమల కృష్ణయ్య, రామకృష్ణ, రాళ్లపల్లి నరసింహులు, రవిచంద్రరెడ్డి, గిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా సెల్ ప్రధాన కార్యదర్శి బాబు, మండల పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో సీతారాముల ఆలయాన్ని నిర్మించిన చంద్రమ్మ



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు లోని బాపూజీ నగర్‌లో దాతల సహాయంతో సుమారు 30 లక్షల రూపాయలతో సీతా రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయాన్ని బి చంద్రమ్మ నిర్మించారు దీనికి తోడు సమరసత సేవా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగను అత్యంత అంగరంగ వైభవంగా సీతా రాముల వారి కళ్యాణాన్ని జరుపుతున్నా మని ఆమె తెలిపారు. నేడు పండుగను పురస్కరించుకుని తైలాభిషేకం పాలాభి షేకం జలాభిషేకం పూలాభిషేకంతో పాటు అలంకరణ చేస్తామని మధ్యా హ్నం 12 గంటలకు పేదలకు అన్నదాన కార్యక్రమం చేస్తామని చంద్రమ్మ మంగళవారం తెలిపారు.

## బాలల పరిరక్షణకై ప్రజాధ్వని మేనిఫెస్టో విడుదల

### ప్రజాధ్వని రాష్ట్ర అధ్యక్షురాలు జల్లా లలితమ్మ



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బాలల ప్రజాధ్వని ఆధ్వ ర్యంలో బాలల హక్కుల పరిరక్షణకు కొరకు రాజకీయ పార్టీల అధి నేతలకు పిల్లల సమస్యలపై రూపొందించిన మ్యానిపెస్టోను అందజేయడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల ప్రజాధ్వని రాష్ట్ర అధ్యక్షురాలు జల్లా లలితమ్మ ప్రకటించారు. మంగళవారం స్థానిక మదనపల్లి పట్టణం పోర్డు సంస్థ కార్యాలయంలో బాలల పరిరక్షణనకు రూపొందించిన మేనిఫెస్టోను సభ్యుల తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర బాలలహక్కుల ప్రజా ధ్వని ద్వారా పిల్లల భవిష్యత్తు కోసం మేనిపెస్టో రూపొందించడం జరి గిం దన్నారు. పాఠశాలల్లో పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ఎన్నికైన ప్రభుత్వాలపై ఉందన్నారు. ఐసీడీఎస్ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని, అంగన్వాడీలలో పిల్లలకు అందించే ఆహారంలో నాణ్య తను పెంచాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలని కోరారు. డైనింగ్ హాళ్లను నిర్మించాలన్నారు. మిని అంగన్వాడీ కేంద్రాలలో ఆయాలను నియమించాలని, ముఖ్యంగా రాష్ట్రంలో ఒకే టీచర్ వుండే 9 వేల పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెంచి తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు.ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని 3 నుండి 18సంవత్సరాల వరకు వర్తించేలా చట్టాన్ని సవరించాలని కోరారు.

## సంక్షేమం,అభివృద్ధి కావాలంటే జగనన్న సీఎంకావాలి



చిట్వేలి మేజర్ న్యూస్ రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కావాలంటే మళ్ళీ జగనన్న సీఎం కావాలని మండలకన్వీనర్ చెవ్వు. శ్రీని వాసులురెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం తుమ్మచెట్లపల్లి హరిజనవాడ, కె.కె.వడ్డిపల్లి సాయంత్రం చిట్వే లి హరిజనవాడ, అరుంధతివాడల్లో ఎల్వి మోహన్రెడ్డి, ఉమా మహేశ్వరరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి. వెంకట రమణ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనువాసులను అత్యధిక మెజార్టీతో గెలి పించి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇచ్చి జగనన్ననుమళ్ళీ ముఖ్య మంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి. చంద్ర, భాస్కర్‌రెడ్డి, వల్లెపు. సుబ్బరాయుడు, డైరెక్టర్ గుంటి వేదవ్యాస్, లింగం. పద్మా కర్నవీన్, రాముడు, స్థానిక నాయకులు, సర్పంచ్, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుబ్బరాయుడుకు ఆర్థిక సహాయం

కడప రూరల్ మేజర్ న్యూస్: వార్త దినపత్రికలో పాత్రికేయు లుగా పని చేస్తున్న ఎన్ సుబ్బ రాయుడు ఇటీవల జరిగిన ఆక్సి డెంట్‌లో తీవ్రంగా గాయపడ్డాడు దీంతో నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తలకు సర్జరీ చేయడంతో స్పందించిన పాత్రికేయులు ఎం.భాషా, కానగల సుబ్బరామయ్య, రామశేఖర్ రెడ్డి తమ వంతు సహకారం అందించడమే కాకుండా దాతల నుంచి కొంత సేకరించి రూ 16000/-లు ఆర్థిక సహకారం అందించారు సుబ్బరాయుడు త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు సుబ్బరాయుడు కృతజ్ఞతలు తెలిపారు

## మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకుందాం

### సింహాద్రిపురం మండల వైకాపా ఇన్చార్జి వీరశివారెడ్డి



సింహాద్రిపురం. మేజర్ న్యూస్: ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మరో సారి ముఖ్య మంత్రిగా గెలిపించుకుందామని సింహాద్రిపురం మండల వైకాపా ఇన్చార్జి కడప ఎంపీ వైయస్ అవి నాష్‌రెడ్డి బావమరది గండ్లూరి వీర శివారెడ్డి ఓటర్లను అభ్యర్థిం చారు. మంగళవారం మండలంలోని కడప నాగయ్యపల్లె, దిద్దేకుంట గ్రామాలలో మండల వైకాపా నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లా డుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరో మారు ముఖ్య మంత్రిగా జగన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలు అన్నారు. ఇంటింటా కార్యక్రమం ప్రచారంలో భాగంగా ప్రజలు అపూర్వ ఘన స్వాగతం పలికారు. మే 13న జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పం చులు నాయకులు పాల్గొన్నారు.

## 80 కుటుంబాలు టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి...

### కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి



కలసపాడు.మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా రానున్న ఎన్నికల్లో తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు రోజు రోజుకు ఆద౼రించడం ఎక్కువై తుందని ఆ నమ్మకంతోనే బద్వేల్ నియో జకవర్గంలో కాంగ్రె స్పార్టీ అభ్య ర్థి విజయజ్యోతి గెలుపు ఖాయం అని ఎగువ తమలపల్లె కాంగ్రెస్ నాయ కులు జి వెంకటరెడ్డి. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ .డి.విజయ జ్యోతి మాట్లా డుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందుబాటు ఉండే 9 పథకాలు తీసుకురావడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో కేంద్రం లో, కాంగ్రెస్ పార్టీ అవసరం ఉందని, బద్వేల్ నియోజకవర్గంలో తనకు, కడప షర్మిలకి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జి వెం కటరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుంచి కాంగ్రెస్ చేరిన కార్యకర్తలు ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## వైకాపా, టిడిపిలను ఓడించండి

### రాజంపేట సిపిఐ శాసనసభ అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్



సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లె మండలంలో ని మడి తాడు సుండు పల్లి గ్రామపంచా యతీలలో రెండవ రోజు సిపిఐ ఎన్నికల ప్రచారం రాజంపేట శాసన సభ అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్ దళిత సంఘాలు గిరిజన సంఘాలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లా డుతూ.. మండలంలో చాలా గ్రామపంచాయతీలు త్రాగడానికి గుక్కెడు మంచి నీళ్లు లమటిస్తున్నారని.. రోళ్ళ మడుగు నీటి పథకం దాదాపు 40 శాతం పనులు పూర్తయినప్పటికీ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా రోల్లమడుగు నీటి పథకం శాపంగా మారిందని ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు ఇవ్వలేని వైకాపా ప్రభుత్వం ఓట్లు అడిగే హక్కు లేదని తెలిపారు. జరికోన ప్రాజెక్టుకు సాగునీటి కాలువలకు నిధులు మంజూరు చేయాలని పించా ప్రాజెక్టు తత్వరికైన పనులు పూర్తిచేసే రైతాం గానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా నాకు అవకాశం ఇస్తే తప్పకుండా సమస్యలు పరిష్కరించి రాజీ లేని పోరా టాలు చేస్తానని తెలిపారు. ఒక సామాన్య గిరిజన బిడ్డకు ఆదరించి ఆశీర్వ దించి కంకి కొడవలి గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

## ఎస్సీ కాలనీలో నీటి ఎద్దడి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిన్న దండ్లులూరు గ్రామంలో త్రాగునీటి సమస్య వెంటాడుతోంది. గత రెండు నెలల గ్రామ సచివాలయం నుండి ఉండవలసిన నీరు అందకపోవటంతో పొలాల నుండి మంచినీళ్లు తీసుకుని వచ్చే వాళ్ళమని పొలాల్లోని పంట కోయటంతో మంచినీళ్లు కూడా రావడం లేదని, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పంట పొలాలకు 3 గంటల ఉచిత విద్యుత్తు సరఫరాను, అధికారులతో మాట్లాడి ఏడు గంటలు చేశారని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు త్రాగునీరు అనాల్సి ఉండేదని, మా కాలనీకి నీళ్లు అందడం లేదని కాలనీవాసులు వాపోయారు. పై విషయమై సచివాలయ కార్యదర్శి సుబ్బరాయుడును వివరణ కోరగా, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజ నీరు విజయ్ శేఖర్ దృష్టికి తీసుకు వెళ్ళమని ఆయన తెలిపిన వివరాల మేం౼కు, నీళ్లు అందకపోవటం వాస్తవమేనని ఎస్సీ కాలనీ ఆ చివరన ఉన్నందున నడివూరు నుండి ఆ చివరకు వెళ్ళవలసిన నీళ్లు చేరటం లేదని, ప్రతి ఒక్కరూ మోటర్ వేసి ఇంటికి వాడుకోవటం వల్ల అనడం లేదన్నారు. ఆ విషయమై ప్రజలతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ

### - మదనపల్లె ఆర్డీఓ హరిప్రసాద్ ఆదేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : నామినేషన్ల ప్రక్రియను పక డ్బందీగా నిర్వహించాలని అధి కారులను మదనపల్లె ఆర్డీఓ హరిప్రసాద్ ఆదేశించారు. మ దన పల్లె అసెంబ్లీ నియో జక వర్గం -164కు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ 18వ తేదీ అనగా (గురువారం) నుండి ప్రారంభం కానున్న నేపథ్యం లో మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు నామినేషన్ల స్వీకరణపై సిబ్బందికి ముందస్తు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అభ్య ర్థులు దాఖలు చేసే నామినేషన్ పత్రాలను జాగ్రత్త గా సరిచూసుకోవాలన్నారు. అవి క్రమపద్ధతిలో ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి నామినేషన్లను స్వీకరించాలన్నారు. సమావేశం లో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహసిల్దార్ రమాదేవి, పాల్గొన్నారు.

## వైసీపీని అఖండ మెజారిటీతో గెలిపించుకుందాం



వేముల. మేజర్ న్యూస్: సంక్షేమ సారధిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం వైసీపీ పార్టీని అఖండ మెజా రిటీతో గెలిపించుకుందాం అని ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి అన్నా రు. వేముల మండలం లోని పెద్దజుటురు, కుప్పగుట్టపల్లి గ్రామాలలో ప్రముఖ వైద్యులు ముఖ్యమంత్రి బామ్మర్ది ఇసి దినేష్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపురెడ్డి, కడప జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్,వేముల మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ, ఎంపీటీసీ గీతాంజలి, యువనాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డితో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా జగన్ మోహన్ రెడ్డిని,కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ అవినాష్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని దినేష్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా డాక్టర్ ఈ.సి దినేష్ రెడ్డి సీతారాముల దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద జుటురు, కుప్పగుట్టపల్లిలో ప్రజ లు, అడుగడుగునా పూల బాటలు వేస్తూ ఘన స్వాగతాన్ని పలికారు. పలు వురికి వైద్యం అందించారు. ముందుగా ఎంపీటీసీ గీతాంజలి,మాజీ ఎంపీటీసీ ఓనిపెంట రామచంద్ర రెడ్డి,చప్పిడి విజయ భాస్కర్ రెడ్డి,వెంకట రమి రెడ్డి దుశ్యాలువ పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,ఎంపీటీసీ గీతాంజలి, బాబ్ జాన్,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి, సర్పంచ్ లు రామలక్షుమ్మ, రామాంజనేయ రెడ్డి, శ్రీను, చెన్నారెడ్డి, నాగప్పా, మాజీ సొసైటీ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, బస్ సుబ్బారెడ్డి, యువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, ఇసి మహేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, లాయర్ హరినాథ్ రెడ్డి, వేమ నారాయణ రెడ్డి, నిరంజన్ రెడ్డి, హేమాద్రి రెడ్డి,చల్లా సునీల్ కుమార్, బ్రహ్మం రెడ్డి, లక్ష్మణ, శ్రీధర్, రామసుబ్బారెడ్డి, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## జయచంద్ర రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

### ఆయన సతీమణి కల్పనా రెడ్డి..

ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్16: తంబళ్లపల్లి నియోజకవర్గం లో రాబోయే ఎన్నికలు నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా తంబళ్లపల్లి నియోజక వర్గం తెలుగుదేశం,జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి మండల కేంద్రంలోని రాగిమానిపల్లిలో విస్తృతగా పర్యటించారు. టీడీపీ ప్రవేశ పెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల్ని ప్రజలలోకి తీసుకెళ్లి వివరించారు. గ్రామంలో వున్న ప్రతి కార్యకర్త తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేసి టిడిపి ఉమ్మడి అభ్యర్థి జయచంద్ర రెడ్డి కి సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీతమ్మ, ఎం.రమాదేవి, సుజాతమ్మ, మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు చిన్ని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, నాయి బ్రాహ్మణ సాధికారి కన్వీనర్ కేశవులు, నియోజకవర్గ బీసీల ఉపాధ్యక్షులు రామానుజులు, ఉపాధ్యక్షులు సోమశేఖర్, చెన్నకేశవ, స్వామి, డాక్టర్ శ్రీరాములు, సుభహాన్, రవి, పెద్ద తుమ్మలప్ప, కేశవయ్య, ఆదినారాయణ, టైలర్ రమణ, వెంకట రమణ, కే రమణప్ప, భూపతి, రామకృష్ణ, ప్రతాప్‌నాయుడు, ప్రతాప్, వేణు గోపాల్, గాండ్ల రెడ్డి, సాయి కే, వెంకటరమణ, ఎస్ భాషా,నజురుల్లా, బేల్దారి నాగరాజ్, కళావతి, కాంతమ్మ, జి సుగుణ టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటేనే చంద్రబాబు

### పొట్టిపాడు, చిన్న శెట్టి పల్లెలో వరద విస్తృత ప్రచారం



రాజుపాళెం,వేజరన్యూన్: నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న అను భవంతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని పేద ప్రజలకు మంచి జరుగుతుందని ప్రొద్దు టూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నా రు. మంగళవారం సాయంత్రం పొట్టిపాడు, చిన్నశెట్టిపల్లి గ్రామాల్లో వరద రాజుల రెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. వారికి ఆ గ్రామాల టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు మంచి రోజులు వస్తాయన్నారు అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందే విధంగా మంచి ప్రణాళికతో ముందుకు వెళ్తారు అన్నారు. అటువంటి నాయకుడిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రచారంలో ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్య క్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, బీసీ నేత చల్లారాజ గోపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కొర్రపాడు రామచంద్రారెడ్డి ముక్తియార్ పొట్టు లక్ష్మిరెడ్డి నరసింహారెడ్డి హరి చంద్ర రెడ్డి భాస్కర్ రెడ్డి జనార్దన్ రెడ్డి ప్రతాప్ పాల్గొన్నారు

## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు ష్యూరిటీ

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగువాసి ప్రసాద్ బాబు



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లె: టిడిపి తోనే మహిళ లకు భద్రత లభిస్తుందని, టిడిపి అధికారంలోకి రాగానే నిరుద్యోగు లకు నెలకు రూ.3వేలు ఆర్థిక సహాయాన్ని ఉద్యోగం వచ్చేవరకు ప్రభుత్వం అందిస్తుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. మంగళ వారం సుండుపల్లి మండల కేంద్రంలోని ఆనందనగర్, కృష్ణానగర్, సంత వీధి, మసీదు విధులలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో జరుగు తున్న అరాచకాలను అక్రమాలను అరికట్టాలంటే ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావాలని అన్నారు. రాజంపేటలో భాజపా ఎంపీ అభ్యర్థి నల్లా రి కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి ఎమ్మె ల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యంలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మాచిరెడ్డిగారి పల్లి గ్రామపంచాయతీకి చెందిన యువకులు వైసిపి నుండి టిడిపిలోకి చేరారు. కార్యకమంలో మండల అధ్యక్షుడు రెడ్డప్ప, సానిపాయి సర్పంచ్ నేతి ఆంజనే యులు, చెప్పిడి రమేష్ నాయుడు, ప్రసాద్ రాజు, జనార్దన్, ఎర్రం రెడ్డి, శివరామ్ నాయుడు, ప్రతాప్ రెడ్డి, చంద్ర శేఖర్ రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌బాబునాయుడు, దామోదర్ నాయుడు, చిన్నంశెట్టి వెంకట రమణ, రామంజులు, తోట రవీంద్ర, జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి, రామ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## టీడీపి అధికారంలోకి రాగానే యువతకు ఉపాధి కల్పన



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ కూట మి అధికా రం లోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్ప నకు కృషి చేస్తా మని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కుమా రుడు రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పులివెందుల మున్సి పాలిటీ పరిధిలోని జయమ్మ కాలనీ, చిన్న కొండా రెడ్డి కాలనీ. వాసవి కాలనీ, గాయత్రీ కాలనీ, అహోబిలాపురం, ఇందిరానగర్ కాలనీలలో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఆయనతోపాటు బీటెక్ రవి కుటుంబ సభ్యులు మారెడ్డి సాహితీ రెడ్డి, మారెడ్డి మేఘన రెడ్డి పాల్గొని బీటెక్ రవికి ఓటు వేయా లని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పులివెందుల ఎమ్మెల్యేగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి )ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భుపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు, భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, కాసిం వల్లి లక్ష్మీదేవి, రమీజా, టీడీపి, జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డ్ నందు ఇటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి కుటుంబ సభ్యులు, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి సతీమణి జ్యోతి ప్రజల ను ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు వంక దార నరేంద్ర రావ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కుమారి, పట్టణ ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు మురళి, మోహన్, మహిళా మోర్చ అఖిల, తెదేపా పట్టణ అధ్యక్షురాలు బోగాల లక్ష్మినారాయణమ్మ, లక్ష్మి, అలవేలు, శైలజ, అంజనమ్మ, భానుమతి, భారతి, వెంకట సుబ్బమ్మ, సుశీల, సుహాసిని, హసీనా స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్లు కాకుమాని ఆనంద్, కామిశెట్టి బాబు, మార్తల సుధాకర్ రెడ్డి, ధనియాల రాఘవ రెడ్డి, ధనుంజయ, శ్రీనివాసుల రెడ్డి, సుధాకర్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, హరీష్, వెంకటసుబ్బయ్య, కాకుమాని బాబు, మాక సుధాకర్, తేజ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలే టీడీపీకి వెన్నముక లాంటివారు

### టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరులోని ఋషి అపార్ట్మెంట్ బుర్రసాదుమఠం దగ్గర నిర్వహించిన జయహోబిసి కార్యక్రమంలో మంగళవారం బీసీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలే తెలుగుదేశంపార్టీకి వెన్నముకలాంటివారని బిసిలను అన్నివిధాలుగా అభివృద్ధికి తోడ్పడెపార్టీ తెలుగుదేశమని వచ్చే ఎన్నికలలో కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చౌడం వెంకటకొండయ్య, వద్దిబాలుడు, బోగా వీరయ్య, మాజీ కౌన్సిలర్ గంజికుంట కృష్ణవేణి ఆంజనేయులు, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ. నాయకులు సుంకరవేణుగోపాల్ నల్లబోతులనాగరాజు, చల్లా రాజగోపాల్ యాదవ్, బొర్రా రామాంజనేయులు, తాటిశ్రీనివాసులు, సోమాబాలయ్య, బోగాబాలవీరయ్య, చంగాసిద్దయ్య, సిరివేరి, వెంకటసుబ్బయ్య, జిసిపుల్లయ్య,శ్రీనివాసాచారి, జనసేన నాయకులు షేక్ జిలాని, బిజెపి నాయకురాలు భోగా శివకళ్యాణి, తదితర బిసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 65 మంది వాలంటీర్లు రాజీనామా



చెన్నూరు మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నూరు, ఉప్పరపల్లి, రామనపల్లి, బయనపల్లి బలసింగయ్యపల్లి గ్రామ సచివాలయాలకు చెందిన 65 మంది వాలంటీర్లు పలు రకాల కారణాల రీత్యా మంగళవారం రాజీనామా పత్రాలను అందచేసినట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు. వాలంటీర్స్ అందించిన రాజీనామా పత్రాలను పరిశీలించిన అనంతరం వాటిని ఆమోదించినట్లు ఎంపిడిఓ తెలిపారు.

## టీడీపితోనే అభివృద్ధి సాధ్యం

### వైసిపి నుండి టిడిపిలోకి వలసలు



వీరబల్లి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని మట్లిగ్రామం ,మట్లిఎల్లంపల్లి లో మంగళవారం వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బాలసుబ్రమణ్యం, టీడీపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజుల సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ అధ్యక్షులను గ్రామంలో ఆహ్వానించి వారికి ఘనంగా సన్మానించారు. గత కొన్ని ఏళ్లుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసి పార్టీ కార్యక్రమంలో పాల్గొంటూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ మండలంలో గుర్తింపు పొందిన ఒక నాయకుడి గా ఉంటూ ప్రస్తుతం టిడిపిలోకి తీర్థపుచ్చుకోవడంతో మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్లు పలువురు చెప్పుకుంటున్నారు. దీంతో పలు గ్రామపంచాయతీ లోని నాయకులు కార్యకర్తలు కూడా నేడో రేపు టిడిపి లో తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. టిడిపి పార్టీలో చేరిన వారిలో ధర్మయ్య, చంద్రయ్య, నాగయ్య, వెంకటరమణ ,వేణుగోపాల్ ,మురళి, చిన్న వెంకటరమణ ,రెడ్డయ్య, బోర్ రెడ్డి గారి పల్లి రవీంద్రనాథ్ రెడ్డి, విశ్వనాధ్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండలం టిడిపి అధ్యక్షుడు బాను గోపాల్ రాజు, సర్పంచ్ నాగార్జున చారి, గుది నాగార్జున, నాగభూషణ్ నాయుడు, రెడ్డప్ప రెడ్డి సురేంద్ర రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ కార్యకర్తలు వైసిపిలో చేరిక



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని మహబూబ్ నగర్ కు చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ వార్డు నెంబర్ మెకానిక్ భాష తోపాటు 20 మంది టిడిపి కార్యకర్తలు వైసీపీలో చేరారు.వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజల వద్దకే సంక్షేమం తీసుకు వచ్చిన ఘనత కేవలం మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, అటువంటి సుపరిపాలన మళ్లీ మనం కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ సీఎం జగన్ కు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణా రెడ్డి , జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్,జిల్లా కార్యదర్శి రాజీవ్ భాషా, రాళ్లపల్లి నరసింహులు, ఎంపీటీసీలు మహబూబ్ పీర ఇషాక్, గుర్రప్ప, వార్డు నెంబర్లు మనీ , సుబ్బారావు, రవి చంద్రారెడ్డి, రుద్రవరం రాము, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరులో అగ్నిమాపక వారోత్సవాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరులో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు కేంద్రాధికారి కె.పి. వెంకటరమణ ఆధ్వర్యంలో మైదు కూరు అగ్నిమాపక కేంద్రం నుండి బయలుదేరి కరపత్ర ములు పంచుతూ విలియమ్స్ నగర్ చేరుకొని అక్కడ ఉన్న ప్రజలకు ఎల్పిజి గ్యాస్ అగ్ని ప్రమా దం జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ప్రయోగపూర్వకంగా చూపించారు. ఈ కార్యక్రమం నందు ప్రజలు అగ్రిమాపక సిబ్బంది హాజరయ్యారు.

## అపూర్వ ప్రేమాభినమానాలు చూపించిన రామేశ్వరం ప్రజలు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక మునిసిపల్ పరిధిలోలో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు జన్మనిస్తే రామేశ్వరం ప్రజలు రాజకీయ జన్మనిచ్చారని, ఇక్కడే మగ్గాల శబ్దాలలోనే తాను జన్మించానని, ఇక్కడి ప్రజలతోనే సహవాసం చేశానని, బాల్యమంతా ఇక్కడే గడిపానని, ఇక్కడి ప్రజల స్థితిగతులు తెలిసిన వాడిని, వారి ప్రేమాభిమానాలు పొందిన వాడినని మరొక్కసారి ఈరోజు గుర్తుకు తెచ్చుకున్నట్లు పేర్కొన్నారు. 53వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా వైస్ చైర్మన్ బంగారు రెడ్డి 27 వార్డులో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, బంగారు రెడ్డి వార్డులోని ప్రతి గడప తొక్కి ఎమ్మెల్యేగా రాచమల్లుకి అలాగే, ఎంపీ అవినాష్ రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రతి గడప తొక్కి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు ,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, క్రియాశీలక కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి పలువురు చేరిక



చింతకొమ్మ దిన్నె మేజర్‌న్యూస్ : స్థానిక మండల హెడ్ క్వార్టర్‌లో కమలాపురం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పుత్త నరసింహారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సైకిల్ గుర్తుకే ఓట్లు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, వైసిపి అసమర్థ పాలనలో భూకబ్జాలు, దందాలు, సెటిల్మెంట్లు, పెరిగిపోయాయని ప్రజలకు వివరించారు, అనంతరం వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి స్థానిక నాయకులు కొత్తపేట గంగమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ జిసి జయకుమార్ రెడ్డి, పాలగిరి భాష, మల్లికార్జున, వెంకటస్వామి వారి అనుచరులు బంధువులు దాదాపు 50 కుటుంబాల వారు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు, పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు, అనంతరం స్థానిక సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు భారీగా విందు భోజనం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో పుత్త నరసింహారెడ్డి అల్లుడు డాక్టర్ యశ్వంత్ రెడ్డి, కుమార్తె దివ్యశ్రీ, డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి, తెదేపా రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకుడు నజీర్,టివి కృష్ణారెడ్డి,భాస్కర్ రెడ్డి, రాజారావు,మహేష్, నాగేంద్ర రెడ్డి,పీరు ప్రసాద్, రవి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది వాలంటీర్లు రాజీనామా



రామాపురం మేజర్‌న్యూస్: మండలం లోని రాచపల్లి. చిట్లూరు. గువ్వల చెరువు. గ్రామాల్లో పని చేస్తున్న వాలంటీర్లు మంగళవారం రాజీనామా పత్రాలను అందజేసినట్లు ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచపల్లి గ్రామంలో 10 మంది చిట్లురులో 4 గురు గువ్వల చెరువు గ్రామంలో ఒకరు చొప్పున రాజీనామా చేసినట్టు ఆయన తెలిపారు. ఆర్థిక పరిస్థితుల వలన అనారోగ్యాల వలన రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

# జనజాతరలా సాగిన టిడిపి ప్రచారం

## - జహాకు వినూత్న రీతిలో స్వాగతం పలికిన డ్యాన్స్ రెడ్డెప్ప



మదనపల్లె, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఒకటో వార్డులో సోమవారం టీడీపీ ఎన్నికల ప్రచారం జనజాతరలా సాగింది. కాగా వార్డు ప్రెసిడెంట్ డ్యాన్స్ రెడ్డెప్ప, వార్డు ఇంఛార్జి మల్లికార్జుననాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరిగి సైకిల్ గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.అయితే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరు కావడంతో వార్డు జనాలతో నిండి పోయింది. అమ్మచెరువు మిట్ట, రంగనాథ పెట్రోల్ బంక్ ఏరియాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులు పట్టి, విజయ తిలకం దిద్దారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.అయితే సైకిల్ గుర్తుపై ఓట్లేసి షాజహాన్ బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు స్పష్టం చేశారు. కాగా వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో జనాలు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఇదిలా ఉండగా డాన్స్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో కళాకారులు వివిధ వేష ధారణ లో వినూత్న స్వాగతం పలికారు. చివరగా డ్యాన్స్ రెడ్డెప్ప నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, మోడెం సిద్ధప్ప, రామిశెట్టి నీల కంఠ, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),హొటల్ శంకర, 22వ వార్డు మెంబర్ నాగరాణి, శ్యామల, వైష్ణవి, గుత్తా సుధాకర్‌నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, వేల్పుల వెంకటేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి ఆదరించండి

## సేవకుడిగా అభివృద్ధి చేస్తా : ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



సుండపల్లి మేజర్ న్యూస్ :సుండుపల్లె మండల పరిధిలోని రాయవరం పంచాయతీలోని గ్రామాలలో ఉమ్మడి జిల్లాల జడ్పీ చేర్మెన్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డితో కలసిప్రచారాన్ని, రాయవరం కావలపల్లి, చినేపల్లి, గువ్వలదిన్నె, దేవవాండ్లపల్లి, జంగంపల్లెలు, సాయిప్రతాప్ నగర్, కుదుమువాండ్లపల్లి,రాయవరం హరజవాడ, మిట్టమీద పల్లె, రాయవరం మెయిన్ రోడ్డు బస్టాండ్ ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న వల్ల మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటే ఓటు వేయండి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్న మళ్ళీ సీఎం అవ్వాలి ప్రచారం నిర్వహించారు. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న వల్ల మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటే నాకు ఓటు వేయండి రాష్ట్రం మరింత అభివృద్ధి సంక్షేమం జరగాలంటే మళ్ళీ జగనన్నను సీఎంగా చేసుకోవాలని అన్నారు. రాష్ట్రములో వాలంటీర్ వ్యవస్థ ద్వారా సూర్యుడు రాక మునుపే మీ ఇంటి తలుపుతాట్టి పెన్షన్లు, అందజేసే ప్రభుత్వం కావాలంటే మీ బిడ్డ జగన్ను గెలిపించండి. అభివృద్ధి పథకాలు ఇంటింటికీ చేరాలన్నా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని హామీలు నెరవేరాలంటే.మళ్ళీ మనం జగనన్నను ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షు రాలు యర్రపురెడ్డి అజంత రాణి, మండల అధ్యక్షులు రామస్వామి రెడ్డి. జడ్పిటిసి ఇస్మాయిల్. సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రెడ్డమ్మ,కరీం భాష, సర్పంచ్‌లు రామా జయచంద్ర, ఆకుల శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి రెడ్డి శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ రహ మాన్ ఖాన్, లోకార్జున్ రెడ్డి, పవన్, అశోక్ రెడ్డి, నవీన్, బీసీ నాయకులు మునిస్వామిపాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

## టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జయచంద్ర రెడ్డి



పెద్దమండ్యం, మేజర్ న్యూస్, ఏప్రిల్ 16 : పెద్దమండ్యం మండల వాండ్ల పల్లి పంచాయతీలో మంగళవారం టీడీపీ జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి జయహొ బీసీ సమావేశములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అవకాశం ఇచ్చి తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా గెలిపిస్తే తంబళ్లపల్లి నియోజకవర్గం పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, అన్నిరంగంలో అభివృద్ధి చేసి చూపిస్తానని, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని, హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ ద్వారా చెరువులకు, కుంటలకునీరు వచ్చే ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు చట్టం తేవడం జరుగుతుందని, 50 సంవత్సరాలునిండిన అర్హులైన బీసీలందరికీ పెన్షన్ అందజేస్తామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, నియెజవర్గా నాయకుడు మల్లికార్జున నాయుడు అన్నారు. అనంతరం మాజీ టీడీపీ జిల్లా ఉప అధ్యక్షుడు విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ బీసీలకు రక్షణ చట్టం, నిరుద్యోగులకు ఉపాధి అన్నదాతకు ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం, కార్యక్రమాలు ప్రవేశపెట్టిడము జరుగుతుంది అని పేర్కొన్నారు. అనంతరం గిరిజన తాండలుకు చెందిన 50 మంది టీడీపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీసీ అధికార ప్రతినిధి త్యాగరాజు, చిన్నికృష్ణ, శంకర్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, బుసిరెడ్డి నాగేశ్వర రెడ్డి, టీడీపీ కార్యకర్తలు సాంబా, మోహన, ప్రభాకర్ రెడ్డి, రామంజులు, పవనకుమార్ రెడ్డి , రామదాసు నాయిక్, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న అరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలం లక్షింగారిపల్లి పంచాయతీలో, అబ్బినాయుడిపల్లి,యానాదిపల్లి,హరిజనవాడలో భాగంగా రైల్వేకోడూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి సతీమణి శిరీష ఎన్నికల ప్రచారం నిర్వమించారు. ఈ సంద ర్భంగా ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ లక్ష్మీకారి పల్లెలో ప్రచారం చేస్తూ చంద్ర బాబు నాయుడు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని వైసిపి ఆగడాలను అరికడదా మని తెలిపారు. బిజెపి జనసేన కార్యకర్తలు భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. కార్య క్రమంలో తాతంశెట్టి నాగేంద్ర సం యుక్త జోగినేని మనీ సుప్రజ అస్తి చంద్రరాజు బిజెపి నాయకులు కార్యకర్తలు టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## రోడ్డు షోలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బి. కొత్తకోట పట్టణంలోని జ్యోతి బస్టాండులో షర్మిల తంబళ్లపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయ యాత్రలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైన మొదట ఐదు సంవత్సరాలు సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు, తర్వాత ఐదేళ్లు సీఎం గా ఉన్న జగన్ మోహన్ రెడ్డి, ప్రత్యేక హొదా కోసం ఎవరైనా ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రానికి పదేళ్ల ప్రత్యేక హొదా ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీల ఎవరికి ఓటు వేసిన మొత్తం బీజేపీ ఖాతాలోనే పడతాయని, బీజేపీ రాష్ట్రానికి ఏమి చేసిందని ఓట్లు వేసేదని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు చొప్పున రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు. తంబళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొండకిందపల్లి కృష్ణారెడ్డి, సీపీఐ నాయకులు మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో నంద్యాల వరద



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో అరాచకపాలనను తరిమి కొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, రాష్ట్ర కార్యనిర్వహణాకార్యదర్శి సానావిజయభాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి , జనసేన నాయకులు మురళి , జిలాన్ స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ టప్పా మహబూబ్ బాషా, గఫార్ , మహమ్మద్ రఫీక్, ముస్తఫా, అబ్దుల్ వహాబ్, కోగటం నాయబ్ రసూల్, జావీద్, గౌస్ పీర్, నజీర్ అహమ్మద్, వెలవల్లి ఖాదిర్, అబ్దుల్ రఫీక్, వహాబ్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీలోకి చేరికలు... కూటమి విజయానికి బావుటాలు

## కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బి.టెక్ రవి



లింగాల. మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీలోకి జోరుగా జరుగుతున్న చేరికలు టీడీపి, జనసేన, బీజేపీ కూటమి విజయానికి బావుటాలని పులివెందుల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలోని మురారి చింతల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పిట్టు రాఘవ రెడ్డి, సరిబాల చిన్నపు రెడ్డి, సరిబాల చలమారెడ్డి, శ్రీనివాస్లు సదాశివుడు, రవికుమార్, రమణ, అనిల్ కుమార్ బాల గంగయ్య,కేతిరెడ్డి రామకృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డితో సహా పలు కుటుంబాలు పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) సమక్షంలో వైసీపీని విడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీటెక్ రవి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ నుంచి అధికంగా చేరికలు జరుగుతున్నాయని, దాని బట్టే అధికారంలోకి రానున్నది కూటమి అని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. పులివెందుల నియోజక వర్గంలో వైసీపీ పట్ల విసుగు చెందిన వారు కూటమిలోకి తరలిరావడం శుభపరిణామమన్నారు. టీడీపీ జనసేన బీజేపీ కలయిక కూడా రాష్ట్ర భవిష్యత్తు కోసమేనన్న సంగతి ప్రజలు గుర్తించాలని కోరారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోడీ నాయకత్వాలను బలపరిచే విధంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి మారెడ్డి జయ భరత్ రెడ్డి, ముబ్బుచింతల పల్లె మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి మురారి చింతల గ్రామ టీడీపీ నాయకులు యస్ సుబ్బారెడ్డి, యస్ గోపాల్ రెడ్డి, పెద్ద గంగాధర, చిన్న గంగాధర పాల్గొన్నారు.

# చంద్రబాబును విమర్శించే అర్హత వీరశివాకు లేదు

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విమర్శించే అర్హత వీర శివారెడ్డికి లేదని పెండ్లిమర్రి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంగటి పెద్ద గంగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెండ్లిమర్రిలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు డబ్బులు తీసుకుని పార్టీ టికెట్లు అమ్ముకుంటున్నాడని వీరశివ ఆరోపించడం సిగ్గుచేటైన విషయం అన్నారు. మూడు నెలల క్రితం చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని ఇప్పుడు ఆయనను విమర్శించడం పనికిమాలిన చర్యని పేర్కొన్నారు. రోజుకు ఒక పార్టీ మారుతూ దిగజారుడు రాజకీయాలు చేయడం అందరికీ తెలిసినవిషయమే అని అన్నారు. ఇప్పుడు ముడుపులు తీసుకుని వైయస్సార్ పార్టీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేయడం ప్రజలు గమనిస్తూన్నారని చెప్పారు. కమలాపురం నియోజకవర్గంలో మిమ్మల్ని ఎవరూ నమ్మరని నీచ రాజకీయాలకు పాల్పడవద్దని హితవు పలికారు.

# రెడ్ల చూపు ఎటువైపు..?

(మొదటి పేజీ తరువాయి)

నమ్మిన వ్యక్తిని బరిలోకి దింపడంతో మరి ఒకవైపు రేడ్లు మద్దతు ఇస్తున్న పార్టీ, మరోవైపు రెడ్డి ఇన్‌చార్జిగా ఉన్న పార్టీ అనే పరిస్థితి రావడంతో రైల్వేకోడూరులో ఈసారి రెడ్లు ఎవరికి మద్దతు ఇస్తారో పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కూటమి తరపున వైసీపీకి బలంగా ఉన్న రెడ్ల కమ్యూనిటీతో పాటు, దళిత కమ్యూనిటీని కూడా అక్కున చేర్చుకునేందుకు కూటమి కి సారథ్యం వహిస్తున్న రూపానంద రెడ్డి జోరుగా పావులు కలుపుతున్నారు. ఇప్పటికే మద్దతు ఇవ్వాలంటూ ఆయన పలు మండలాల రెడ్డి కమ్యూనిటీ నాయకులను కలవడం, అలాగే దళిత నాయకులను అక్కున చేర్చుకుంటూ ఉండడంతో ఇప్పుడు దృష్టి అంతా రెడ్ల చూపు ఎటువైపు ఉందో అని పలువురు చర్చించుకుంటున్నారు. మరి వారి మద్దతు ఎవరికి ఉంటుందో తెలియాలంటే ఎన్నికల ఫలితాల వరకు ఆగాల్సిందే.

### అసంతృప్తి నేతలకు గాలం

గడచిన ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నా తమకు ఎటువంటి పనులు జరగలేదని అసంతృప్తిగా ఉన్న నాయకులకు కూటమి నాయకులు గాలం వేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది కూటమితో జతకట్టేందుకు సిద్ధంకాగా, అతి త్వరలో మరింతమంది జెండా మార్చేందుకు సిద్ధమవుతున్నారని రైల్వే కోడూరులోని ఐదు మండలాలలో ఇదే పరిస్థితి కొనసాగుతుంది. మరి రాబోవు 25 రోజులలో మరి ఎవరు ఏ వైపు ఉంటారో అర్థం కాని పరిస్థితి రైల్వే కోడూరు నియోజవర్గంలో నెలకొంది.

### పార్టీ మారం, మద్దతిస్తాం!

తాము పార్టీ మారమని, కానీ కూటమికి మద్దతిస్తామని చెబుతూ కొందరు నాయకులు హామీలు గుప్పిస్తున్నారు. మరి ఇలా ఒక పార్టీలో ఉండి మరో పార్టీకి మద్దతు ఇస్తామంటూ ప్రచారం జోరుగా కొనసాగుతుండడంతో అసలు ఇది జరిగే పనేనా అంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. స్థానిక నాయకులపై అసంతృప్తో లేక అధిష్టానంపై అసంతృప్తితో తెలియదు కానీ చాలామంది గోడ దూకే అవకాశం లేకపోయినా మద్దతు ఇచ్చేందుకు మాత్రం మంతనాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే రైల్వేకోడూరు నియోజకవర్గంలో అనేక మండలాలలో వైసిపి నుండి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. మరి తాము అండగా నిలుస్తున్న వైసిపి పార్టీకి రెడ్లు మద్దతుగా నిలుస్తారో లేక అవతలా మనోడే అంటూ అభయం ఇస్తారో వేచిచూడాలి.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాటిలైట్ సిటీ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శాటిలైట్ సిటీ ఎదురుగా ఉన్న ఇండియన్ పెట్రోల్ బంకు పక్కన ఉన్న గాలి మిషన్ వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయినట్లు తెలిపారు.మృతి చెందిన వ్యక్తి వయసు 25-30 సంవత్సరాల మధ్య ఉంటాయని బ్లాక్ జీన్స్ ప్యాంటూ,నలుపు ఆకుపచ్చ రంగు గల ఫుల్ షర్ట్ ధరించాడని తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపడితే మృతుని ఆచూకీ తెలియరాలేదని మృతదేహం ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఆనవాళ్లు కనడుతున్నాయన్నారు. సంఘటన పై స్థానికులను విచారించగ ఉదయం మద్యం మత్తులో తూగుతూ అక్కడే తిరుగుతూ ఉండేవాడన్నారు.శవపరీక్ష నిమిత్తం మృతదేహన్ని రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్కాలర్ స్కూల్ ఆవరణలో ఆరోగ్య సురక్ష శిబిరం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోపవరం నాలుగో సచివాలయం లింగారెడ్డి కొట్టాల శ్రీనివాపురం లోని ప్రజలకు స్కాలర్ స్కూల్ ఆవరణలో మంగళవారం ఆరోగ్య సురక్ష శిబిరంలో డాక్టర్ హనీఫ్ బాబా ఆధ్వర్యంలో డా. హిమబిందు డా. సుదేశ శ్రీ తేజ ఆప్తమాలజిస్ట్ 359 మందికి సేవలను అందించారు. ఈ కార్యక్రమంను డీపిఎంఓ డా.. శశిభూషన్ రెడ్డి పర్యవేక్షణ చేశారు. డా హనీఫ్ బాబా మాట్లాడుతూ ఎండలు ఎక్కువ గా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని వడదెబ్బ గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో సీ హె చ్ ఓ కృష్ణమ్మ సూపెర్వైజర్స్ బి ఏ వర ప్రసాద్ చంద్ర కళ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ నె పొలియన్ జాషువ ఫార్మసీ ఆఫీసర్ శ్రీధర్ ఆరోగ్య మిత్ర సుబ్బలక్ష్మి సిహెచ్‌ఓలు నిర్మల దివ్య గౌతమీ నాగలత అంజలి నీనా ప్రణీత హెల్త్ అసిస్టెంట్‌లు శ్రీను, లక్ష్మి, నారాయణ, చంద్రశేఖర్ ఆరోగ్య కార్యకర్తలు మేరీ మాణిక్యమ్మ డీఇఓ ప్రసన్న, అరుణ, హర్షిత, మహిళా పోలీస్ ఆదిలక్ష్మి, ఆశ కార్యకర్తలు కళావతి, అనసూయ, లక్ష్మి, బిందు, జ్యోతి, వెంకట సుబ్బమ్మ, బాలనాగమ్మ, శ్రీవాణి, జ్యోస్నా తదితరులు పాల్గొన్నారు.

# ఓబయ్యను పరామర్శించిన ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పంచాయతీ రామాయపల్లె గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సచివాలయ కన్వీనర్ అల్లూరి ఓబయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, బద్వేల్ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి లు అల్లూరి ఓబయ్యని పరామర్శించి అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకోవడం జరిగింది. నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా, ఆపద వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణ రెడ్డి , జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్,జిల్లా కార్యదర్శి రాజీవ్ భాషా, రాళ్లపల్లి నరసింహులు, ఎంపీటీసీలు ఇషాక్, గుర్రప్ప, వార్డు నెంబర్లు మనీ , సుబ్బారావు, రవి చంద్రారెడ్డి,, నారాయణరెడ్డి, రుద్రవరం రాము, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఉండాలి : ఎస్పీ



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు టీటీడీ ఆధ్వర్యంలో నేటి నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమవుతున్న నేపథ్యంలో కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మంగళవారం కళ్యాణ వేదికను సందర్శించి స్థానిక పోలీసు అధికారులకు పోలీస్ భద్రత ఏర్పాట్లపై దిశా నిర్దేశితాన్ని తెలియజేయడం జరిగింది. ముందుగా ఆయన ఈనెల 22వ తేదీ నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణ వేదికను కడప డి.ఎస్.పి షరీఫ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి వెంకట రాముడులతో పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను చూసేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కావున గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా 22వ తేదీ రాత్రి టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణానికి ఒక ప్రణాళిక ప్రకారం భద్రత దృష్ట్యా పోలీసులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కళ్యాణోత్సవానికి ప్రముఖులు రానున్న నేపథ్యంలో పకడ్బందీ పోలీసు బలగాల ఏర్పాటు చేయాలన్నారు. భక్తజన సాంద్రత ఎక్కువగా ఉన్నందువల్ల ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం ఉండకూడదన్నారు. ఒంటిమిట్టలో శ్రీ కోదండ రామాలయం, కళ్యాణ వేదిక, తదితర ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లపై స్థానిక పోలీసు లకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షించేలా పోలీస్ అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశితం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్‌స్పెక్టర్ జి. రాజు, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తమరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రావు తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# ముక్కోన పోటీలో విజేత ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఇవ్వాలని ప్రజలను ఇండియా కూటమి అభ్యర్థి స్తున్నది. చంద్రాకు మద్దతుగా సి.పి.ఐ. సి.పి.యం. కాంగ్రేస్ విశ్వనీయంగా ప్రచారాలు చేపడుతున్నారు. నామినేషన్ల పర్వము ఈ నెల 18వ తేది నుండి ప్రారంభం కావడముతో పార్టీ అభ్యర్తులు ప్రజల ఆశీస్సులు పొందేందుకు పలు రకాలుగా ప్రయత్నాలు మొదలు పెట్టినారు అయితే ప్రజల తీర్పు ఎలా ఉంటుందో పార్టీలకు నాయకులకు అంతుపట్టడములేదు. ఈ సారి ఎన్నికలలో ఎవరు గెలిచినా స్వల్ప మెజార్టీతోనే ప్రజలు చర్చించుకుంటున్నారు.

# రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రైతు రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఈడ్చని సేద్యం బాగుపడవని పెద్దలు ఎప్పుడో చెప్పారన్నారు. బిజెపి, వైకాపా ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉందని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉండడం శోచనీయమన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించమని అడిగినందున మోడీ ప్రభుత్వం రైతుల మీద పోలీసులు కాల్పులు జరిపించి పొట్టన పెట్టుకుందన్నారు. అలాగే జగన్ ప్రభుత్వోలో పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ సకాలంలో అందడం లేదన్నారు. సున్నావడ్డీ, పావలావడ్డీ పథకాలను నీరుగార్చినట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు నిరాశ కేంద్రాలు అయ్యాయని చెప్పారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం రైతు మెడలకు ఉరిత్రాళ్లు బిగించడమే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షలు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుందన్నారు. రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో కనీస మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించడం, పంట నష్టం జరిగిన 30 రోజుల్లో పంటల బీమా రైతు ఖాతాల్లో వేయడం జరుగుతుందన్నారు. రైతుకు అనుకూలంగా ఎగుమతి-దిగుమతి విధానాన్ని రూపొందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పరికరాల మీద జీఎస్టీ మినహాయింపు ఉంటుందని తులసిరెడ్డి అన్నారు.

# పులివెందులకు చేరుకున్న ఈవీఎం మిషన్లు

## స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన అధికారులు



పులివెందులటౌన్. మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గానికి సంబంధించిన లోక్‌సభ అభ్యర్థుల ఈవీఎంలు సోమవారం రాత్రి పులివెందుల పట్టణానికి చేరాయి. పులివెందుల ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో. ఈవీఎంలను భద్రపరచడం జరిగింది. రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు సమక్షంలో ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు వీటిని స్ట్రాంగ్ రూములో ఉంచి స్ట్రాంగ్ రూముకు అందరి సమక్షంలో సీల్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గానికి సంబంధించిన లోక్ సభ అభ్యర్థుల ఈవీఎంలు మాత్రమే వచ్చాయని పేర్కొన్నారు. ఈవీఎం మిషన్లు 361. ఈవి ప్యాడ్లు 391 వచ్చాయన్నారు. మరో రెండు రోజులలో పులివెందుల అసెంబ్లీకి సంబంధించిన ఈవీఎంలు ఈవి ప్యాడ్ లు వస్తాయన్నారు. వాటిని కూడా అందరి సమక్షంలో భద్రపరుస్తామని పేర్కొన్నారు. మరో 10 రోజులలో ఈవీఎంలను అందరి సమక్షంలో పరీక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల తహసిల్దార్ రమేష్ బాబు, ఎస్సై అరుణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి, బీజేపీ నాయకులు లక్ష్మయ్య, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఫోర్స్ పోలీసుల కవాతు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని ఎగురామాపురం చింతల పల్లె గ్రామాలలో రానున్న ఎన్నికల్లో దృష్ట్యా పోరుమా మిల్ల సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో స్పెషల్ ఫోర్స్ పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని రామాపురం తంబళ్లపల్లె కలసపాడు రామాపురం గ్రామాలలో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించేందుకుగాను మండల ప్రజలకు ధైర్యాన్ని నింపి సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ చిరంజీవి, ఎస్ఐ నాగమురళి పిలుపునిచ్చారు. ఎవరైనా ఘర్షణలకు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినట్లయితే వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రజలందరూ స్నేహభావంతో ఒకరికొకరు సలహాలు సూచనలు ఇస్తూ గ్రామంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకుండా అధికారులకు పోలీసులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి గ్రామంలో మంచి వాతావరణంలో సోదరాభావంతో ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు జాగ్రత్తగా నడుచుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వాటి వివరాలను పూర్తిగా అధికారులకు తెలియజేయాలని మీరు తెలియజేసిన విషయాలను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉజ్వల భవిష్యత్తు

### డాక్టర్ స్వాతి చక్రపాణి, రామ్ కుమార్




కురబలకోట, మేజర్ న్యూస్: కురబలకోట మండలం, బద్దిపల్లి ఎంపీపీఎస్ పాఠశాలని మంగళవారం హైదరాబాద్ నగరంలోని సమరిటన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామ్ కుమార్, ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి, గీతలు సందర్శించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ వేసవి సెలవులలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ పిల్లలకి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి క్లుప్తంగా వివరించారు. మీరు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని తద్వారా పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా పిల్లలకి చాక్లెట్లు, ఎన్స్ అండ్ పెన్సిల్స్ పంచిపెట్టారు. చదువుల్లో రాణిస్తే మరిన్ని బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి.రమణ పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి



రాజంపేట,మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని రాజంపేట,దిగువ బసి నాయుడుగారి పల్లెలోని మండల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న స్లాస్ పరీక్షా కేంద్రాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఆయన వెంట స్థానిక మండల విద్యాశాఖ అధికారి రఘునాథరాజు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం జగనన్న గోరుముద్ద నాణ్యతను పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సిబ్బందితో భేటీ అయి పలు సలహాలు, సూచనలు అందజేశారు.

# నామినేషన్స్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలి

### నామినేషన్స్ ప్రారంభం నుంచి అన్ని నివేదికలు ఎలక్షన్ కమిషన్ కు పంపాలి
### కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

రాయచోటి మేజర్ న్యూస్ : జిల్లాలో ఈనెల 18 నుంచి మొదలయ్యే నామినేషన్స్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నామినేషన్ ప్రారంభం నుంచి రాబోయే రోజులలో వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన విధులపై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అధికారులతో మాట్లాడుతూ ఎస్ఎంఎస్ డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీ ద్వారా సీజర్స్, రిలీజెస్ అంశాలలో ప్రగతిని ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించాలన్నారు. నామినేషన్స్ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని, అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు నిర్దేశిత నమూనాలో నివేదికలను సమర్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్, జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్‌లపై రోజువారి నివేదిక సమర్పించాలన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్‌టి టీమ్స్, మైక్రో అబ్జర్వర్ల, నియామకం, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీమ్స్ రిజిస్టర్ మెయింటెనెన్స్ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, వివిధ విభాగాల నోడల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబు, జగన్, పవన్ బిజెపి పార్టీకి తొత్తులుగా మారారు

(మొదటి పేజీ తరువాయి)

మదనపల్లి మేజర్ న్యూస్ : బాబు, జగన్,పవన్ లు బిజెపి పార్టీకి తొత్తులుగా మారారు..ఏపీకి రాజధాని, పోలవరం, ప్రత్యేక హెూదా, వంటి హామీలు ఏమయ్యాయి?? ఇవన్నీ ఫ్యాన్ గాలికి కొట్టుకుపోయియా అంటూ ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అధికార ప్రతిపక్ష పార్టీలపై విరుచుకుపడింది.. మంగళవారం ఏపీ న్యాయ్ యాత్రలో భాగంగా మదనపల్లి పట్టణానికి వై.యస్.షర్మిల విచ్చేసింది... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష పార్టీ నాయకులైన చంద్రబాబు పవన్ లపై విమర్శలే లక్ష్యంగా ఆమె ప్రసంగం కొనసాగించింది.. ఆమె సభను ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్ఆర్ బతికినంత కాలం హంద్రీనీవా కాలువ ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందించాలని తపనపడ్డారు.. 10 శాతం పనులను పూర్తి చేయలేక చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి పూర్తి చేయలేక ఆ సమర్థులుగా మిగిలిపోయారు.. మదనపల్లికి రింగ్ రోడ్డు ఏర్పాటు, మదనపల్లికి టమాట ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజ్,మదనపల్లి చీరలకు బ్రాండ్, వంటి హామీలు ఫ్యాన్ గాలికి కొట్టుకుపోయాయా అంటూ ఎద్దేవా చేశారు.. ప్రత్యేక హెూదా మన రాష్ట్రానికి ఊపిరి లాంటిది.. అధికారం ఇవ్వండి.. మోడీ మెడను వంచ ప్రత్యేక హెూదా తెస్తానన్న హామీ ఏమైంది.. బిజెపితో దోస్తీ కోసం పోలవరం, ప్రత్యేక హెూదా, రాజధాని,లను తాకట్టు పెట్టాడు..ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అమరావతిని సింగపూర్ చేస్తానన్నాడు.. సీఎం జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు ఏర్పాటు చేసి అభి వృద్ధి చేస్తానన్నాడు.. ఒక్క రాజధాని కూడా లేకుండా పోయింది.. వైఎస్ఆర్ బతికినంత కాలం వ్యవసాయం పండగ.. నేడు రైతులను ఆదుకునే ప్రభుత్వమే లేదు.. రైతులకు డ్రిప్పు పరికరాలు అందించిన పాపాన పోలేదు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు.. పంట నష్ట పరిహారం అందించాడా..వీళ్ళా ప్రజలను పరిపాలించేది..రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు గాలి మాటలకే పరిమితం అయ్యాయి . 23 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి.. మెగా డీఎస్సీ ద్వారా ఏర్పాటు పూర్తి చేస్తానని నమ్మ బలికాడు.. మెగా దగా డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చాడు.. నాలుగేళ్లకు పైగా నిద్రపోయాడు.. ఎన్నికల ముందు లేచి సిద్ధమంటు మీ ముందుకు వస్తున్నాడు.. ఇచ్చిన హామీలు నెరవేర్చి తర్వాత ప్రజల ముందుకురా ఆమె నిలదీసింది. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చి నేడు ఆ మద్యంతోనే ప్రజల సొమ్ము దోచుకుంటున్నాడు.. వైయస్సార్ బిడ్డగా మాట ఇస్తే నిలబెట్టుకోవాలి మాట తప్పకూడదని సూచించింది.. సంక్షేమ పథకాలు మీ ఇంటికి తీసుకొస్తా... హస్తం గుర్తుపై ఓటేసి పవన్ కుమార్ రెడ్డిని గెలిపించండి మీ అందరికీ అందుబాటులో ఉంటాడని ప్రజలను కోరింది...అంతకుముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేను నమ్మిన పార్టీ అన్ని రకాలుగా మోసం చేసింది.. నేనున్నానంటూ వైఎస్ షర్మిల వెన్నుదన్నుగా నిలిచింది.. వై.ఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీని ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని విశేష కృషి చేస్తున్నారు.. ప్రాణాలకు తెగించి రాక్షస నాయకులతో పోరాడుతుంది.. ఈ వైసీపీ నాయకుల వల్ల మదనపల్లి పట్టణం అభివృద్ధి లేకుండా 20 ఏళ్లు వెనక్కి వెళ్ళింది..రాక్షస పాలన పోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చింది. ఈ సభలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎస్ రెడ్డి సాహెబ్, సురేందర్ రెడ్డి, పి ఎల్ నరసింహులు,లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# చంద్రబాబు కుట్రతోనే వివేకా కేసు తప్పు దారి

### చేయని తప్పుకు మనోవేదనకు గురి అవుతున్నాం
### నిజాలు ఎప్పటికైనా బయటికి వస్తాయి : కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి

కడప రూరల్ మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ అధి నేత చంద్రబాబు కుట్రతోనే తన పెద్ద నాన్న వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసు తప్పు దారి పట్టిందని కడప పార్ల మెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఆరోపించారు బుధవారం ఆలంఖాన్ పల్లె దగ్గర ఉన్న తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తమ సోదరి నర్రెడ్డి సునీతక్క చంద్రబాబు కుట్రలో భాగంగా తమ పై అభాండాలు వేస్తోందన్నారు. కేసుకు సంబంధించి ముందు ఒక విధంగా ఇప్పుడు మరో విధంగా మాట్లాడటం విడ్డూరమన్నారు తాము ఏ తప్పు చేయలేదని ఎం పి వైఎస్ అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు చేయని నేరానికి తన తండ్రి జైల్లో ఉన్నారని చెప్పారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ వివేకా నందరెడ్డి రెడ్డి ఓడిపోవడానికి కారణం చంద్రబాబు, ఆదినారాయణ రెడ్డి, బీటెక్ రవి, సిఎం రమేష్ నాయుడులే కారణమన్నారు తన పెద్ద నాన్న వివేకానంద రెడ్డిని దొంగ దెబ్బ తీసి తమ కుటుంబాల మధ్య చిచ్చు పెట్టారని వాపో యారు వివేకానందరెడ్డికి గుండె పోటు అని దాంతో బాతు రూంలో పడి రక్త గాయాలయ్యాయని ముందు చెప్పింది సునీతక్క ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖరరెడ్డిలేనని అది సిబిఐ రిపోర్టులో కూడా ఉందన్నారు ఇప్పుడు ఆ అపవాదును తనపైకి నెట్టడం శోచనీయమన్నారు. చివరి దశలో వివేకా నందరెడ్డిని ఒంటరిని చేసి వేధింపులకు గురి చేసిన సం గతి మరచి పోయారా అని ప్రశ్నించారు రాంసింగ్, సునీతక్క కలిసినప్పటి నుంచి కేసు తప్పు దారి పట్టిందని ధ్వజమెత్తారు హత్య జరిగిన స్థలానికి నేను వచ్చేలోపు వందల మంది ఆ ఇంట్లో ఉన్నారని జరిగిన సంఘటన గురించి పోలీసులకు ముందుగా సమాచారం అందించింది తానేనని చెప్పారు ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో సునీతక్క, షర్మిలమ్మలు చంద్రబాబు, ఏబీఎన్ రాధా కృష్ణలు రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతూ మమ్మల్ని దోషులుగా చిత్రీకరించ డానికి అవాస్తవాలు చెప్పడం విచారకరమన్నారు డబ్బులిచ్చి దస్తగిరి అనే వ్యక్తి చేత తప్పుడు ఆరో పణలు చేయిస్తున్నారని వాపోయారు సిబిఐ, సునీతక్క దస్తగిరి లోపాయికారి ఒప్పందాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. న్యాయస్థానాల మీద తనకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. వాస్తవం ఎప్పటికైనా బయటికి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మసి పూసి మారేడు కాయ చేయడం మంచి పద్ధతి కాదన్నారు .పెద్ద నాన్నలు డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి, వైఎస్ వివేకా నందరెడ్డి, తన తండ్రి భాస్కర్ రెడ్డిల ఆశీస్సులు తనకు ఉన్నాయని ఎంపిగా అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు



# సేవ చేస్తాం ఆదరించండి

(మొదటి పేజీ తరువాయి)



విపరీతంగా పెరిగి పోయి సామాన్యుడికి భారంగా మారాయని, కేవలం వైసీపీ నాయకులకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని, ఇప్పటికే తమ ట్రస్టు ద్వారా అనేక మందికి వైద్యం అందించి, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపిస్తే రైల్వే కోడూరు అభివృద్ధితో పాటు అన్ని మండలాలను అభివృద్ధి వైపు నడిపిస్తామని వారు తెలియజేశారు. ప్రజల నుండి అపూర్వస్పందన లభిస్తుందని, ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి గత నాలుగు ఎన్నికల్లో గెలిచిన వారు ఏం చేశారో తెలుసుకొని కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, ఆ అభ్యర్థి తరఫున ప్రజలకు అండగా నిరంతరం సేవ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి వస్తున్న స్పందన చూస్తుంటే ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా తెలుస్తోందని, ఇప్పటికే చాలామంది నాయకులు కూటమికి మద్దతు పలుకుతూ తమ వెంట నడుస్తున్నారని, అలాగే రాబోవు రోజుల్లో కూడా రైల్వే కోడూరు అభివృద్ధి రైల్వే కోడూరు అభివృద్ధి కోసం తపన పడే ప్రతి ఒక్కరు కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని వారు కోరారు.

## అంకురార్పణతో కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)



పల్లకిపై ఆసీనులను గావించారు. అనంతరం ప్రధాన కలశాన్ని అద్భుతంగా అలంక అలంకరించడం జరిగింది. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో విశ్వక్సేనుని ఆరాధనతో ఆలయ స్వస్తి పుణ్యా వాచనము భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మేళతాళాలతో ఆలయంలోని ఈశాన్య భాగంలో ఉన్న పుట్ట వద్దకు టిటిడి ఆలయ అధికారులు అర్చకుల పర్యవేక్షణలో తరలివెళ్లి నాగుల పుట్టకు వస్త్రధారణ నిర్వహించి షోడశోపచార విధులతో ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ వాయిద్యాలతో పుట్టమన్ను చేత పట్టుకుని ఆలయ ప్రాంగణంలోకి తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ప్రధాన కలశ అలంకరణ, పంచ పాలక, నవగ్రహ, అష్టదిక్పాలక, సప్తమాతృక, వాస్తు ప్రధాన కళాశాల, కంకణ ధారణ షోడశోపచార విధులతో అర్చకులు ఆవాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, సూపర్డెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితర టిటిడి అధికారులు, ఆలయ అర్చక బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు. నేడు 17వ తేదీ బుధవారం ఉదయం10:30 నుండి 11:00 గంటల మధ్య మిధున లగ్నంలో ధ్వజారోహణం, శ్రీరామనవమి, పోతన జయంతి సాయంత్రం 4:00 గంటల నుంచి 7:00 గంటల వరకు కవి సమ్మేళనం, 7:00 గంటల నుంచి 9:00 గంటల వరకు శేషవాహన సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు.



# చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

### టిడిపి అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి



కడప అర్బన్ మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష అని కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని 45వ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో మంగళవారం విస్తృతంగా ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి, సూపర్ సిక్స్ పథకాల లబ్ధిని వివరిస్తూ, ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను స్థానికులకు అందించి, సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే 4000 పెన్షన్ అందిస్తామని, వృత్తిదారులకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందిస్తామని, చంద్రన్న పెళ్లి కానుకగా లక్ష రూపాయలు అందిస్తారని, చంద్రన్న బీమా ద్వారా ఏదేని ప్రమాదాల్లో మరణిస్తే రూ10 లక్షలు అందించి ఆదుకోవడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి, మహిళా సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. కడప నీటి కష్టాలు శాశ్వతంగా తీరుస్తామన్నారు.వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి, ప్రజలకు ఏమి చేసింది లేదని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని వైసిపి సర్వనాశనం చేసిందని, ఇక రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి పాలనకు, వైసిపి పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలు గమనించారని, ఇక ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, సరస్వతమ్మ, నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చిన ఘనత సీఎందే

గాలివీడు ,మేజర్ న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా నెరవేర్చిన ఘనత సీఎం జగన్ దేనని, ఏదైనా మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి సీఎం జగన్ అని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని అరవీడు గ్రామంలోని లక్కంవాండ్లపల్లె, ఉయ్యాల వాండ్లపల్లెలలో శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.లక్కంవాండ్లపల్లె, ఉయ్యాల వాండ్లపల్లె లలో కార్యకర్తల ఆత్మీయ అనురాగాల మధ్య శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డిలు జోరుగా ప్రచారం నిర్వహించారు.ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని వారు అభ్యర్థించారు. త్వరలో సీఎం జగన్ విడుదల చేయనున్న మ్యానిఫెస్టో పై ప్రజలు ఎదురు చూస్తున్నారంటే ,జగన్ పై ప్రజల్లో నమ్మకం,భరోసా ఉందన్నారు.మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు హామీలను, భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. జగన్ ప్రభుత్వంలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందాయన్నారు.వీరి వెంట మండల వైకాపా కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి,మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్ మొద్దీన్ (ఎస్.కె), వైసిపి మండల ఎన్నికల ఇంఛార్జి గడికోట సుదీప్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచలు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే చంద్రబాబు

### పొట్టిపాడు, చిన్నశెట్టిపల్లెలో వరద విస్తృత ప్రచారం



రాజుపాళెం, మేజరన్యూస్: నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న అనుభవంతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని పేద ప్రజలకు మంచి జరుగుతుందని ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పొట్టిపాడు, చిన్నశెట్టిపల్లి గ్రామాల్లో వరదరాజుల రెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారికి ఆ గ్రామాల టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు మంచి రోజులు వస్తాయన్నారు. అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందే విధంగా మంచి ప్రణాళికతో ముందుకు వెళ్తారన్నారు. అటువంటి నాయకుడిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిలను గెలిపించుకోవాలని ప్రచారంలో ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, బీసీ నేత చల్లారాజగోపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కొర్రపాడు రామచంద్రారెడ్డి ముక్తియార్, పొట్టు లక్ష్మిరెడ్డి, నరసింహారెడ్డి, హరిచంద్ర రెడ్డి భాస్కర్ రెడ్డి జనార్దన్ రెడ్డి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల కొనసాగాలంటే వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలి



ఖాజీపేట మేజర్ న్యూస్: రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని మైదుకూరు నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డి పేర్కొన్నారు. అధికారం దక్కించుకోవడానికి మాయమాటలు చెప్పి మోసం చేసే తెలుగుదేశం పార్టీని నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. మండల పరిధిలోని మిడుతూరు పంచాయతీలో మంగళవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి ఎమ్మెల్యేకి అడుగున ఘన స్వాగతం లభించింది. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మైదుకూరు నియోజకవర్గ అభ్యర్థి నైనా నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, వైసీపీ మండల నాయకులు ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అచ్చుకట్ల కరిముల్లా, మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ మున్వర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జోరుగా సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రచారం

రాజంపేట మేజర్‌న్యూస్ : రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో రాజంపేట అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఇంటి ఇంటికి ప్రచారం జోరుగా కొనసాగింది. మంగళవారం సాయంత్రం పట్టణంలోని ఆకులవీధిలో డాక్టర్ సుధాకర్ ఇంటి దగ్గర నుండి ప్రారంభించి, ఆర్.ఎస్. రోడ్, సత్యమ్మ బండవీధి, గడ్డి వీధి లో టీడీపీ-జనసేన-బీజేపీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, రాజంపేటకు జిల్లా రావాలన్నా తనకు ఓటు వేసి టిడిపిని గెలిపించాలని కోరారు. ప్రజలు, వ్యాపారస్తులు సుగవాసికి అడుగు అడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం-బిజెపి-జనసేన, పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థిని రేణుక ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలి

### అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావుకు వినతి



రాజంపేట మేజర్‌న్యూస్: రాజం పేట పట్టణంలోని బోయినపల్లిలో ఉన్న టువంటి అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని రేణుక మరణం పై సమగ్ర విచారణ జరిపించి విద్యా ర్థిని తల్లిదండ్రులకు న్యాయం చేయా లని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూని యన్ ఆర్ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణా రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యు ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థిని మధ్యాహ్నం భోజనం చేసి రూమ్‌లోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయిందని, ఆ కళాశాల యాజమాన్యం ఒత్తిడి వల్లే బాలిక ఆత్మహత్య చేసుకుందని విద్యార్థి సంఘంగా మేము ఆరోపిస్తున్నా మన్నారు. సంఘటన జరిగిన వెంటనే విద్యార్థిని తల్లిదండ్రులకు కానీ పోలీసు లకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా దాచిపెట్టి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గతంలో కూడా అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో అనేక సంఘటనలు జరిగాయని. డబ్బులు. అది కారం. ఉండడంవల్ల అక్కడ జరుగుతున్న టువంటి అనేక విషయాలు బయ టకు రాకుండా దాచి పెడుతున్నారని. విచారణ జరిపితే అక్కడ జరుగుతున్న అన్ని విషయాలు బయటకు వస్తాయని ఆయన అన్నారు. ఆ కళాశాలపై విచా రణతో పాటు మృతి చెందిన విద్యార్థిని రేణుక తల్లిదండ్రులకు న్యాయం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వంశి. సాయి మహేష్. రవి తదితరులు పాల్గొన్నారు.

## ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న వీర శివ

### టిడిపి నేత బాలిశెట్టి హరిప్రసాద్



కడప సిటి, మేజర్‌న్యూస్ : కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి ఊసరవెల్లి రాజకీయాలు మానుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి బాలిశెట్టి హరిప్రసాద్ హితవు పలికారు. హరి టవర్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబును, కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డిని విమర్శించే స్థాయి వీర శివారెడ్డికి లేదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మీరు ఎన్నిసార్లు డబ్బులు టిక్కెట్టుకు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలు రావడంతో 2004లో వైఎస్ హయాంలో కాంగ్రెస్ పంచన చేరి, తిరిగి పార్టీలు మారి టిడిపి గురించి మాట్లాడడం సరికాదన్నారు. నరసింహారెడ్డి ఓడినా, పార్టీలోనే ఉన్నారని, జరిగే ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గంలో టిడిపి అఖండ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీకే దిన్నె మండల నాయకులు గంధం మోహన్ బాబు మాట్లాడుతూ రోజుకో పార్టీ, పూట కో మాట మాట్లాడే వీర శివాకు చంద్రబాబు విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. టిడిపి ఎమ్మెల్యేగా కోట్లు తెచ్చి అభివృద్ధి చేసింది మరిచావా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కృష్ణారెడ్డి, గంధం ప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎల్ సి ఇంచార్జ్ ఎల్ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు స్థానిక సీయోను పురం వీధిలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ వల్ల మంటలు చెలరేగితే ఏ విధంగా ప్రమా దాన్ని నివారించాలో స్థానిక ప్రజలకు ఎల్‌సి ఇన్‌చార్జ్ ఎల్.రామకృష్ణ అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలలో కానీ పం ట పొలాలలో కానీ ప్రమాదవశాత్తు ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారాన్ని అందివాలన్నారు. అగ్నిమాపక కేంద్రాని కి సమాచారాన్ని అందించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి తగిన చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. చాలామంది అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఏమి చేయాలో తెలియని అయోమయ స్థితిలో ఉంటారని అలాంటి సమయంలోనే తెలివిగా ఆలోచించి వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకొని అగ్ని ప్రమాదాల భారీ నుండి బయటపడాలన్నారు.

# త్రాగునీటి సమస్యపై చర్యలు చేపట్టాలి

### ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్ : వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్ అధికారులకు సూచించారు. మంగళవారం విజయవాడ, ఏపీ సెక్రటేరియట్‌లోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తాగునీటి సరఫరా, ఎంజిఎన్ఆర్ఈజిఎస్, విద్యుత్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. కల క్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డ్వామా పీడీ మద్దిలేటి, అర్ డబ్ల్యూఎస్ ఎస్.ఈ. సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. విడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారు లతో మాట్లాడుతూ జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం 80 హ్యాబిటేషన్స్‌లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని వచ్చే మే, జూన్ మాసాలలో కూడా నీటి సరఫరా చేసేందుకు వెంటనే ప్రపోజల్ పంపాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా రామాపురం, గాలివీడు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, సంబేపల్లి, చిన్నమండెం, సుండుపల్లె, బి కొత్తకోట, తంబళ్లపల్లె మండలాలలో త్రాగునీటి ఎద్దడిపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. గ్రామపంచాయతీ లు, హ్యాబిటేషన్లు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్, ఈ మూడు నెలలు క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్య రాకుం డా అధికారులు యాక్టివ్ గా ఉండాలన్నారు. జిల్లాలోని తాగునీటి పథకాలను పరిశీలించి ఎక్కడైనా మరమ్మత్తులకు గురై ఉంటే వెంటనే చేపట్టాలని, ఇం దులో ముఖ్యంగా పైపులైన్లు లీకేజీలు, బోర్ల మరమ్మత్తులు పూర్తి చేయా లన్నారు. జిల్లాలో ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లయితే ఆర్డబ్ల్యూ ఎస్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230 కి ఫోన్ చేసి నీటి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని ఏపీఎస్పీ డీసీఎల్ అధికారులను ఆదేశించారు. మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలం దరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు.

## వేసవిలో దాహం తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు



ఖాజీపేట మేజర్‌న్యూస్: వేసవి కాలంలో పేద ప్రజలు పదచారులు దా హం తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సుధాకర్ టీ స్టాల్ వద్ద శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సీనియర్ జర్నలిస్ట్ తవ్వా చంద్ర ఓబుల రెడ్డి మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకూ చలివేంద్రంలో రోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు తెలి పారు. ఏటా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నా మని, అందులో భాగంగానే ఈ ఏడాదీ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలి పారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు అవసరమైతేనే బయ టకు రావాలని సూచించారు. జిల్లాలో ఎండలు బాగా పెరుగుతున్న దష్ట్యా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. బయటకు వచ్చేటప్పుడు తలపై టోపీ ధరించాలని, లేకుంటే గొడుగు పట్టుకుని వెళ్లాలని చెప్పారు. ఈ కార్య క్రమంలో శివశంకర్, మాలకొండయ్య, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్, ముచ్చు మర్రి సుధాకర్ రెడ్డి, డివి సుబ్బారెడ్డి, కవ్వ ఉట్టి సుబ్బనారాయణ పాల్గొన్నారు

## సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### రిటర్నింగ్ అధికారి బి.వెంకటేశ్వర్లు

పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలో 2024 సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించిన రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 18 తేదీ ఎన్నికల నోటిఎ కేషన్ విడుదల అవుతుందని 18 నుంచి 25 తేదీ వరకు నామినేషన్లను స్వీకరి స్తామని తెలిపారు. ఎన్నికల సంబంధించి అన్ని పార్టీల నాయకులతో సమావే శం నిర్వహించి విధి విధానాలు తెలియజేసినట్లు వెల్లడించారు. మే నెల 13 పోలింగ్ జరుగుతుందన పులివెందుల పరిధిలో 300 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## నిరుద్యోగ సమస్య పోవాలంటే కూటమిని గెలిపించాలి



బి.కోడూరు మేజర్‌న్యూస్: బి.కోడూరు మండలంలోని ప్రభావల వీడు మరియు సిద్దుగారిపల్లె గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆదేశాల మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి,అభ్యర్థి బొజ్జ రోశన్న, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి జగన్ అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు వారి స్వలాభానికి చూసు కున్నారు తప్ప ప్రజా అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. ప్రజలను మభ్యే పెట్టడానికి వైస్సార్ చేయూత డబ్బును విడుదల చేశామని దొంగ బటన్ నొక్కడాని మహిళలు చెప్తున్నారు అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి వస్తేనే అన్నారు. నిరుద్యోగ సమస్య పోవాలంటే చంద్రబాబు ను సీఎం చెయ్యాలి అన్నారు. జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కూ టమి అభ్యర్థి బొజ్జ రోశన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో గోడి రమణ రెడ్డి,గోడి భాస్కర్ రెడ్డి,రమణ రెడ్డి ,రామ మోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రామ సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన జెఎంజె కళాశాల

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నగర శివార్లలో ఉన్న జెఎంజె కాలేజీకి చెందిన విద్యార్థిని నవ్య శ్రీ రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించింది. జేఎంజె బాలికల కళాశాల కడప ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదు వుతున్న విద్యార్థిని రాష్ట్రస్థాయిలో మూడవ స్థానాన్ని సాధించింది విద్యార్థిని సి నవ్య శ్రీ ఎంపీసీ గ్రూపు 464/470 హాల్ టికెట్ నెంబర్24241111640 కావున జె ఎం జె సంస్థ యజ మాన్యం కళాశాల సిబ్బంది వారి తల్లిదండ్రులు తోటి విద్యార్థులను అభినందనలు తెలియజేశారు తమ విద్యార్థిని సి నవ్య శ్రీ అత్యుత్తమ మార్కులు సాధించింది తమ కాలేజీ లో చదువుకున్న ప్రథమ. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల అందరికీ వారి తల్లిదండ్రులకు శుభాభివంద నం తెలియజేశారు మా కళాశాల రీ ఓపెనింగ్ జూన్ ఒకటవ తారీఖున ప్రారంభం అవుతోందన్నారు కావున మా కళాశాల నుంచి అడ్మిషన్లు జరుగు చున్నవని మా కాలేజీ ప్రత్యేకతలు ప్రతిభావంతులైన అధ్యాపకులు చే విద్యా బోధన కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్ అదనపు క్లాసులు నీట్ జెఈఈ మెయిన్స్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వబడుతుందని చెప్పారు సాధారణ ఫీజులతోనే కార్పొరేట్ స్థాయిలో విద్యా ప్రమాణాలు చదువుకోవడానికి ఆహ్లాదకరమైన వాతావరణం చక్కటి విద్యా బోధన తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం, ఎంపీసీ బైపిసి, ఎంఇసి, సిఇసి, గ్రూపులు కలవన్నారు. బాలికలకు ప్రత్యేక ఆశ్రమ సదుపాయం ఉందన్నారు .

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 16: ములకలచెరువు మండల కేంద్రంలో మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 3వ రోజున లీడింగ్ ఫైర్ మాన్ టి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉష్శ్రీ ఇండియన్ గ్యాస్ ఆఫీసు, హెచ్ పి పెట్రోల్ బంకు సిబ్బందికి కరపత్రాలను పంపిణీ చేసి ఆయిల్ ఫైర్స్ వద్ద ప్రజలకు గ్యాస్ వాడకంపై డెమో చేసి అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే 101/08582-294455 నంబర్లకు సమాచారం అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది గణేష్ కుమార్, వీరభద్రారెడ్డి, అల్లాబక్షు, చలపతి, మనోజ్ కుమార్, నాగభూషణ రెడ్డి పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ ఆత్మీయ సభ

ముద్దనూరు మేజర్ న్యూస్ ప్రొద్దుటూరు లోని శేగిరెడ్డి కాటి రెడ్డి కల్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన నాయీబ్రాహ్మణ ఆత్మీయ సభ కార్యక్రమానికి ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి టీటీడీ బోర్డు మెంబెర్ సిద్దవటం యానాదయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరు లోని ప్రతి ఒక్క నాయీబ్రాహ్మణుడు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి కి తోడుగా, అండగా నిలబడి వైస్సార్సీపీ పార్టీ గెలుపు కోసం కష్టపడాలి ఆయనను మరల శాసనసభ్యులుగా మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన తెలియజేసారు. అలాగే మన వైస్. అవినాష్ రెడ్డి పార్లమెంట్ సభ్యులుగా, వైస్. జగన్ మోహన్ రెడ్డి ని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కడప జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు ఎమ్. గురప్ప, నాయీ బ్రాహ్మణ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు కిషోర్, కర్ణ, శ్రీనివాసులు కృష్ణమాచార్య స్వామిజి , పార్వతి , నాయీబ్రాహ్మణ సోదర సోదరిమానులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఆదర్శపాఠశాల విద్యార్థిని



(సంబేపల్లి - మేజర్ న్యూస్): మోడ్రన్ పెంటత్లాన్ పోటీలకు సంబేపల్లె ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు పిడి షామీర్ బాష ప్రటనలో తెలియ జేసారు. గత నెల 30న తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు పోటీలను నిర్వహించా రన్నారు. ఈ పోటీలలో ఆదర్శ పాఠశాల లో 9వ తరగతి చదువు తున్న ఎం పల్లవి అండర్- 19 విభాగంలో పోటీలో పాల్గొని ప్రతిభ కనపరచి జాతీయ పాఠశాల పోటీలకు ఎంపికైందన్నారు. ఈ నెల 28వ తేది నుండి 30వ తేది వరకు మహారాష్ట్ర రాష్ట్రంలో అమరావతిలో జరుగు 67వ జాతీయ పాఠశాల పోటీలలో పాల్గొననుందన్నారు. ఈఘనత సాధించిన పల్లవి, పిడి షామీర్ బాష ను ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందించారన్నారు.

## వైకాపా విజయం ఏకపక్షమే

మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గంలో వైకాపా విజయం ఏకపక్షమేనని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,తట్టివారిపల్లి సర్పంచ్ సిద్దల దీప వేమారెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం తట్టివారిపల్లెలో ఎన్నికల ప్రచారం అత్యంత కనీవిని ఎరుగని రీతిలో జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఏపీ ఎండిసి చైర్‌పర్సన్ షమీం అస్లాం, మునిసిపల్ చైర్ పర్సన్ వి. మనూజా రెడ్డి, వైస్ ఛైర్మన్ నూర్ అజాం,రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,యువనాయకులు బి. శశాంక్ రెడ్డికు భారీ గజమాల తో ఘనస్వాగతం పలికారు. నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు జగన్మోహన్ రెడ్డి పేదల వ్యతిరేకులు, పెత్తం దారులపై పోరాడుతున్నారని, ప్రజలంతా అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. అనంతరం తట్టి శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ సిద్దల దీపా వేమారెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయంగా అభివర్ణించారు. కార్యక్రమంలో సర్పంచులు దండు కరుణాకర్ రెడ్డి, ఆనంద పార్థసారధి,శరత్ రెడ్డి,ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు సాయి శేఖర్ రెడ్డి, బి.ఏ.ఖాజా, నాయకులు శ్రీనివాసులు, డాక్టర్ ఏ.వి. సుబ్బారెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,నీరుగట్టి రమణ, జేసిఎస్ ఇంచార్జ్ అనంత మునిశేఖర్,నాగరాజు,బోనాసి జాన్ బాబు,మల్లికార్జునరెడ్డి, వెంకట రమణ, బండి శివన్న, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లు రాజీనామా

### పెండ్లిమర్రిలో 24 మంది, యర్రగుంట్లలో 50మంది

పెండ్లిమర్రి/యర్రగుంట్ల మేజర్ న్యూస్ : పెండ్లిమర్రి మండ లంలో మంగళవారం 24 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. గొందిపల్లె పంచాయతీలో 12 మంది, తిప్పిరెడ్డిపల్లె పంచాయతీలో 12 మంది రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డికి సమర్పించారు.



యర్రగుంట్ల మండలం పరిధి లోని చిలమకూరు గ్రామ సచివా లయాల్లోని 50 మంది వాలంటీర్లు మంగళవారం స్వచ్ఛందంగా రాజీ నామాలు చేసి ఆ పత్రాలను ఎంపీ డీఓ జాషువా అందజేశారు. రా నున్న ఎన్నికలలో వాలంటీర్లు పాల్గొ న వద్దన్న ఎన్నికల కమిషన్ ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణ యం తీసుకున్నట్లు వారు తెలిపారు. కడప ఎంపీ అభ్యర్ధులు అవినాష్ రెడ్డి, జమ్మల మడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డిలను గెలుపు బాటలో నడిపిం చేందుకు ముందుంటామన్నారు.

## మహాశక్తితో మహిళకు 15 వందల ఆర్థిక సాయం

### టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం ద్వారా ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఆర్థిక సాయం మహిళల ఖాతాల్లో వేస్తామని టిడిపి వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కుమ్మ రాంపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి ఎన్డీఏ కూటమి మహిళలకు పెద్దపీట వేస్తోందని, అందుకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. ప్రతి కుటుంబంలో 18 నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 నేరుగా వారి ఖాతాల్లో వేయడం, తల్లికి వందనం కింద ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15 వేలు అందజేత, అలాగే దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం కింద స్థానిక బస్సుల్లో మహిళలందరికీ టిక్కెట్ లేని ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్. రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డి లను గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెప్పలి రెడ్డయ్య, నడిపి ఓబులు, బాల నర్సింహులు, రామ్మోహన్, మబ్బు గోపాల్ బిజెపి, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరి వీరేశలింగం జయంతి

బద్వేలు మేజర్ న్యూస్: తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి సాహితీవేత్త శ్రీ జానో దారకుడు సంఘసంస్కర్త బహు ముఖ పద్మశాలి కందుకూరి వీరేశలింగం గారు అని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు అన్నారు మంగళవారం స్థానిక బద్వేలు పట్టణంలోని పిఎస్ భవనం నందు డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఐద్వా సిఐటియు ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో కందుకూరి వీరేశలింగం గారి చిత్రపటానికి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... కందుకూరి వీరేశలింగం గారు ఏప్రిల్ 16న 1848 నందు మద్రాసులో జన్మించారు ఆయన అనునిత్యం శ్రీ విద్య కై పరితపిస్తూ ఉండేవారు ఆ రోజు ల్లో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతూ వారిలో కూడా అంటుర్రని తనాన్ని రూపుమాపాలని లక్ష్యంతో చదువుకునే వారందరికీ కలిసి చదువు చెప్పేవారన్నారు. ప్రభుత్వాలు కేంద్రంలో రాష్ట్రంలో ఆ విధంగా చేయడం లేదు విద్యకు తక్కువ స్థాయిలో ఖర్చు చేస్తున్నారు సమాజంలో మార్పుకు చదువు ఒకటే మార్గం అన్నారు అప్పుడే ఆయనకు మనం ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున ఐద్వా నాయకురాలు మోక్షమ్మ బాలమ్మ కైరున్ బి రామ లచ్చమ్మ సిఐటియు పట్టణ నాయకులు పి కొండయ్య డివైఎఫ్ఐ నాయకులు యు ఆంజనేయులు 1848షరీఫ్ జోషి మహిళ నాయకురాలు ఫాతిమా కళ చంద్రకళ మాధవి షబానా ఓబులమ్మ స్వర్ణ చాందిని తదితరులు పాల్గొన్నారు

## టీడీపి అభ్యర్థి వరదకి దప్పేర్ల భాస్కర్ కుటుంబం సన్మానం



ప్రొద్దు టూరు మేజర్ న్యూస్ స్థానిక మునిసిపల్ పరిధిలో తెలు గు దేశం పార్టీ ప్రచారం సంద ర్భంగా మంగళవారం ఉదయం శ్రీనివాస నగర్‌లో దళిత నాయ కుడు దప్పేర్ల భాస్కర్ కుటుంబం సభ్యులు టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డికి ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో యువకుల వీరంగం

### "ఇరు వర్గాలకు గాయాలు కేసు నమోదు"



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని అంబక పల్లి రోడ్డు జ్యోతి హాస్పిటల్ వద్ద తాగిన మైకంలో యువకులు ఘర్షణ పడిన సంఘటనలో పెద్ద జుటూరుకి చెందిన వేణు, వంశీ, పాండు కృష్ణారెడ్డి, జస్వంత్ పట్టణంలోని ఎర్రగుడిపాలెంకు చెందిన మల్లికార్జున, చందు, పండు, నాగిరెడ్డి మరి కొంతమంది యువకులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కడప రోడ్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద వేణు మరియు మరి కొంతమంది కారు తిప్పుకుంటూ ఉండగా అదే సమయంలో బైక్ పై వస్తున్న ఎర్రగుడిపాలెం కు చెందిన మల్లికార్జున బైక్ కు కారు తగిలింది. కారులో వెళ్లేవాళ్లు అక్కడ కారు ఆపకుండా వెళ్లడంతో మల్లికార్జున తన మిత్రులకు ఫోన్ చేసి కారును వెంబడించి అంబకపల్లి రోడ్డు లోని జ్యోతి హాస్పిటల్ సమీపం లోకి వచ్చేసరికి కారును క్రాస్ చేశారని అక్కడ మల్లికార్జున మరియు అతని మిత్రులు కారులో వున్న వారితో మాట మాట అనుకుంటూ ఘర్షణ కు దిగారు. ఇరువురు వారికి సంబంధించిన వారికి ఫోన్‌లో సమాచారం అందివ్వడంతో వారందరూ అక్కడకి చేరుకోని ఇరు వర్గాలు కట్టెలతో బండరాళ్లతో ముష్టి యుద్ధాలు చేసుకున్నారు. చుట్టూ పక్కన ఉన్న వాళ్ళు ఇరువర్గాలను విడిపించే ప్రయత్నం చేయగా వారి మీదకి కూడా వెళ్లడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘర్షణలో ఇరువర్గాలకు గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి పోలీస్ స్టేషన్ కు తరలించారు. గాయాలైన వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి : వై.యస్. షర్మిల

పీలేరు మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హత్యా రాజకీయా లను ప్రోత్సహిస్తున్నా డని వైఎస్ వివేకానంద రెడ్డిని చంపిన వ్యక్తి కడపలో మళ్లీ టికెట్టు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాడని మా తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రా న్ని అన్ని రకాల అన్ని విధాల అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని నాశనం చేశారని ఏపీసీసీ అధ్యక్షురాలు కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల తీవ్రంగా ఆరోపించారు మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయచోటి మీదుగా మదనపల్లి వెళుతూ మార్గమధ్యం లో పీలేరు క్రాస్ రోడ్డులో బహిరంగ సభలో ప్రసంగించారు పీలేరు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోమశేఖర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిం చాలని ఆమె కోరారు గతంలో తెలుగుదేశం పాలనలో ఇంటి పట్టాలు ఇచ్చుటకు పేదలకు ఇచ్చిన డీకేటి భూములను ఒక రూపాయి కూడా నష్టపరి హారం ఇవ్వకుండా భూములు లాక్కున్నారని రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత డికెటి భూములకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరియాలు విచారని ఎనిమిది రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేశారని రైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేశారని ఆమె తెలిపారు. రాష్ట్రంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే రాష్ట్ర ప్రత్యేక హోదా కల్పిస్తా మని అర్హులైన వారందరికీ నెలకు పెన్షన్ 8300 ప్రతి ఇంటికి సంవత్సరానికి లక్ష రూపాయలు ఉచితంగా ఇస్తామని షర్మిల తెలిపారు పీలేరు నియోజక వర్గంలో అభివృద్ధి శూన్యమని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని అమ్ముకుంటూ కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని ఇసుక మన్ను మైనింగ్ లిక్కర్ తో కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారు అని ప్రస్తుతం ఎమ్మెల్యే రబ్బర్ స్టాంపుగా మాత్రమే ఉన్నారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి కు అడుగులకు మడుగులెత్తుతున్నారని ఆమె విమర్శించారు.

# సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుత్తాను ఎమ్మెల్యేను చేయండి

## ప్రజలను కోరిన టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



చెన్నూరు, మేజర్ న్యూస్: సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుత్తాను ఎమ్మెల్యేగా చేయాలని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ కోరారు. మంగళవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించి టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మన్నూర్ అక్బర్ మాట్లాడుతూ పుత్తా నరసింహా రెడ్డి, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కమలాపురంలోనే నివాసం ఉంటూ గత 20 సంవత్సరాల నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాగళమై పనిచేస్తున్నారన్నారు. ఇక్కడ గెలిచినా ఎమ్మెల్యేలు వేరే నియోజకవర్గంలో ఉంటూ ప్రజా, స్థానిక సమస్యలు గాలికి వదిలేశారన్నారు. పుత్తా ఎమ్మెల్యే అయితే అన్నివర్గాల అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమము కోసం పనిచేస్తారని చెప్పారు. టీడీపీ అధికారంలో వస్తే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తారని అలాగే మహిళలకు తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉన్నా 15000, ఆడబిడ్డ నిధి క్రింద ప్రతినెలా 1500 సంవత్సరానికి దీపం పథకం ద్వారా 3 గ్యాస్ సిలిండర్ ఉచితం, ప్రత్యేక ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జిల్లా అంతటా ఉచిత ప్రయాణం, యువకులకు 20 లక్షలు ఉద్యోగాలు, అంత వరకు 3000 నిరుద్యోగ భృతి, సురక్షిత మంచినీటి సౌకర్యం, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టూ రిచ్ పథకం, ప్రతి పాస్ బుక్ దారునికి 20 వేలు, సంపద సృష్టిస్తూనే పేదలకు సంక్షేమము చేస్తామన్నారు. ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చేసి స్థానిక అవసరాలను తీర్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి కొప్పోలి కృష్ణా రెడ్డి, టీడీపీ నాయకులు లింగ దిన్నె శివారెడ్డి, బీసీ సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, ముండ్ల నరసింహా రెడ్డి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# నాటకం సమాజ దర్పణం



కడప వైవీయు, మేజర్న్యూస్: సమాజ అభివృద్ధికి సామాజిక స్పృహను రగిలించడంలో నాటకం అద్వితీయమైన పాత్రను పోషిస్తుందని యోగి వేమన విశ్వవిద్యాలయం సీనియర్ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య అన్నారు. సంఘసంస్కర్త, నాటక రచయిత కందుకూరి వీరేశలింగం జయంతి సందర్భంగా తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని వై వి యు లలిత కళల శాఖ రంగస్థల కళల విభాగాధిపతి డా. మృత్యుంజయ రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య మాట్లాడుతూ నాటకం సజీవమైన దన్నారు. సురభి నాటక సమాజం కడప జిల్లా ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిందన్నారు. ఐటీ సెల్ సంచాలకులు తుమ్మలకుంట శివప్రతాప్ మాట్లాడుతూ రంగస్థలం నటుడిగా రాణించాలంటే కావల్సిన మెళుకువలనువివరించారు. లలిత కళల శాఖ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య ఎం ఎం వినోదిని మాట్లాడుతూ పండితుల నుంచి పామరుల వరకు అర్థం చేసుకునేది ఒక్క నాటకమేనన్నారు. మహిళలు, దళితులు, మతవిశ్వాసాలు, సామాజిక రుగ్మతలపై నాటకాలు వచ్చాయని , ప్రజలను చైతన్యం చేశాయన్నారు. సమాజ అభివృద్ధి కోసం నాటకం ఎప్పుడు ముందుంటుంది అన్నారు. తెలుగు శాఖ విభాగాధిపతి ఆచార్య పార్వతి మాట్లాడుతూ లలిత కళల విద్యార్థులు గొప్ప గొప్ప నాటకకర్త లుగా ఎదగాలని ఆకాంక్షించారు. నటుడు మాజేటి వెంకట నాగ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ నాటకం ఇచ్చే ఆనందాన్ని సినిమా ఇవ్వదన్నారు. విదేశాల్లో సజీవంగా ఉన్నాయని మనదేశంలో ఆదరణ తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నటుడు కోడికూతల ఓబులేసు మాట్లాడుతూ సమాజంలో ఉన్న సమస్యలపై నాటకాలు విల్లు ఎక్కు పెడతారన్నారు. అనంతరం అవధాని, కవి, నాటక రచయిత, దర్శకుడు, నటుడు మాజేటి వెంకట నాగ లక్ష్మీప్రసాద్ ప్రఖ్యాత నటుడు కోడికూతల ఓబులేసులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో లలిత కళల విభాగం అకడమిక్ కన్సల్టెంట్స్ డాక్టర్ కొప్పోలు రెడ్డిశేఖర రెడ్డి, వలసిగాండ్ల సుధాకర్, చదలవాడ వెంకటేష్, బోయ చినరాయుడు, సూరి చంటి, యం.వాసవి, అధ్యాపకుల, విద్యార్థులు పాల్గొన్నారు

# హస్తం గుర్తుకు ఓటు వేయండి విజయ జ్యోతి



పోరుమామిళ్ల, మేజర్న్యూస్: పోరుమామిళ్లలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు మెయిన్ రోడ్డుపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎండి విజయ జ్యోతి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి షర్మిలారెడ్డి , ఎమ్మెల్యే అభ్యర్థి అయినా నాకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో విజయ జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వంట గ్యాస్ 500 రూపాయలకు, ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షల రూపాయలతో ఇల్లు కట్టిస్తుంది అన్నారు అలాగే ప్రతి మహిళకు ప్రతినెల 8333 రూపాయలు ఇస్తుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు అన్వర్, సిపిఐ మండల కార్యదర్శి మస్తాన్ సిపిఎం వీరయ్య, కేశవ, బండి జకరయ్య కాంగ్రెస్ పార్టీ, సిపిఐ ,సిపిఎం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో 100 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలో చేరిక



రామాపురం మేజర్న్యూస్ : మండలంలోని కసిరెడ్డి గారి పల్లె గువ్వలచెరువు గోప గుడిపల్లె గ్రామాలలో సుమారు 100 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలోకి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి ల సమక్షంలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఈ సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందింది అన్నారు అలాంటి నాయకునికి రాష్ట్ర ప్రజలందరూ మద్దతు పలికి మరల ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరి పైన ఉందన్నారు త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని ఎంపీ మిధున రెడ్డిని గెలిపించాలన్నారు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి వైసీపీప్రభుత్వానికి మద్దతు పలికి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు కార్యక్రమంలో సుదీప్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి జడ్పిటిసి వెంకటరమణ సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి భూషణ్ రెడ్డి వైసిపి నాయకులు మహేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి రేఖం నారాయణ రఘురామయ్య శివయ్య యోగానంద రెడ్డి సుకుమార్ రెడ్డి షంషేర్ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్డిఏ కూటమి అభ్యర్థుల విజయానికి రైతులు కృషి చేయాలి

## - ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా విజ్ఞప్తి

## - ముసలకుంట నాగయ్య ఆధ్వర్యంలో ఘనస్వాగతం



మదనపల్లె, మేజర్న్యూస్ : ఎన్డిఏ కూటమి అభ్యర్థుల విజయానికి రైతులు కృషి చేయాలని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీకి గ్రానైట్ హమాలీ యూనియన్ మద్దతు ప్రకటించింది. మంగళవారం స్థానిక మదనపల్లి పట్టణం గొల్లపల్లి సర్కిల్ గ్రానైట్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సభ్యుల కోరిన మేరకు మదనపల్లి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసలికుంట నాగయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో గ్రానైట్ హమాలీ అసోసియేషన్ సభ్యులు ఉమ్మడి పార్టీల నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కు సైకిల్ గుర్తుకు మరియు బిజెపి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఉమ్మడి పార్టీల ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే హమాలీలకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. పేదల పక్ష పాత ప్రభుత్వం రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, కేంద్రంలో నరేంద్ర మోదీతో సాకారం అవుతుందన్నారు. కావున రాష్ట్రంలో టిడిపిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటే ఉమ్మడి ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి మనకు అండగా ఉంటారన్నారు. అలాగే కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. కార్మికులు, కర్షకులు పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని ఉమ్మడి ప్రభుత్వం నిజం చేస్తుందని చెప్పారు. హమాలీలు యూనియన్ అధ్యక్షులు రెడ్డప్ప, శంకర, మస్తాన్, మహేష్ మద్దతు తెలిపారు. అనంతరం మదన పల్లి టొమోటో మార్కెట్ యార్డ్ నందు జరిగిన సమావేశానికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగ య్య మాట్లాడుతూ రైతుల సంక్షేమ ప్రభుత్వం కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. అప్పుడే టొమోటోకు మద్దతు ధరలు, ఇతర ప్రాంతాలకు ఎగుమతులు జరుగుతాయని పేర్కొన్నారు. కావున రైతులంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించి చంద్రబాబు ప్రభుత్వాన్ని షాజహాన్ బాషాను గెలి పించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.మస్తాన్, మోడెం సిద్ధప్ప రామిశెట్టి నీలకంఠ, బొమ్మిశెట్టి పురుషోత్తం, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), ఎంఆర్పిఎస్ నాయకులు ఆరేటి వాసు, నాగరాజ, ముదిమడుగు రామ్మూర్తి రజక సం ఘం నాయకులు రెడ్డప్ప, గోపాల్, మునిరత్న, నాగరాజు, హరిబాబు, రైతులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సద్దా స్టేట్ జాయింట్ సెక్రటరీగా సత్యప్రసాద్ నియామకం

మదనపల్లె, మేజర్ న్యూస్ : సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన సత్యనారాయణ మెడికల్స్ నిర్వాహకులు సత్య ప్రసాద్ (డి.ఫార్మసీ) నియమితులయ్యారు. ఈనెల 14వ తేదీన తిరుపతి కరకంబాడి రోడ్డు, శ్రీబాలాజీ ఫెడటప్ కెమిస్ట్ భవన్ ట్రస్ట్ నందు జరిగిన సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ (సద్దా) 2వ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సద్దా అధ్యక్షులు పి.వి.రత్నం, ప్రధాన కార్యదర్శి కరుణ కుమార్ గుప్తా, కోశాధికారి సాధు ప్రసాద్ తదితరులు సత్య ప్రసాదును నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం సత్యప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్ డీలర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి స్టేట్ జాయింట్ సెక్రటరీగా నియమించినందుకు సద్దా అధ్యక్ష, కార్యదర్శులు మరియు సహకరించిన డ్రగ్ డీలర్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. సద్దా స్టేట్ జాయింట్ సెక్రటరీగా నియమితులైన సత్య ప్రసాదుకు పట్టణంలోని ప్రముఖులు, డ్రగ్ డీలర్లు శుభాకాంక్షలు తెలిపారు.